

## పరిష్కారం లేని సమస్య లేదు

**జిల్లా జడ్జ్ జి.రాజగోపాల్**

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 29, సెప్టెంబర్ 2024 16 పేజీలు



# కుమ్మక్కయ్యారు

**సీఎంఆర్ ధాన్యంలో భారీ కుంభకోణం**

**పలు మిల్లులపై క్రిమినల్ కేసులు**



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి :** కంచె చేను మేసిన చందంగా తయారైంది ఖమ్మం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల పనితీరు. ముడుపులకు అలవాటుపడిన ఆ శాఖ అధికారులు ఏకంగా ప్రభుత్వాన్నే మాయ చేశారు. ఒకటి కాదు, రెండు కాదు... ఏకంగా రూ.200 కోట్లకు పైగా సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లర్లు మాయం చేస్తే అందినకాడికి దండుకుని ఏమి తెలియనట్టు మిన్నకుండి పోయారు. చేసిన పాపం ఎన్నటికైనా బట్టబయలు అవుతుందన్నట్లు వారి అక్రమం ఎంతో కాలం సాగ లేదు. ఎప్పుడో వానా కాలంలో చెల్లించాల్సిన సీఎంఆర్ ధాన్యం తాలుకూ రైస్ నేటికి ప్రభుత్వానికి అందకపోవడంతో పాటు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్ల నుండి సరైన సమాధానం లేకపోవడంతో ఎట్టకేలకు టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగడంతో అసలు గుట్టురట్టయింది. ప్రస్తుతానికి వారు జరిపిన తనిఖీల్లో కండ్లు చెదిరిపోయే నిజాలు వెల్లడి కావడంతో పాటు మొత్తం సుమారు రూ.200 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయం అయినట్లు తెలుస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది.

2వ పేజీలో...

## రూ.200కోట్లు కొల్లగొట్టారు

ఇప్పటికే పలు మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన జిల్లా ఉన్నతాధికారులు నేడో రేపో మరిన్ని మిల్లులు వాటి యజమానులపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం చేశారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పౌర సరఫరాల శాఖ నిర్వాకంతో జిల్లా పరువు బజారునపడగా జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ఏమాత్రం భయం లేకుండా ఇంతటి అక్రమానికి ఒడిగట్టిన అధికారులపై కఠిన చర్యలకు రంగం సిద్ధం అయింది.

**- పూర్తిగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు -**

2023-24 వానాకాలానికి సంబంధించి 1,20,53,28 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వం



## పర్యావరణ సంరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

డిగ్రీ కళాశాలలో అవసరమైన వసతుల కల్పనకు కృషి

పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితా అందించాలి

16వ పేజీలో...

- ప్రభాత వార్తకు స్పందన -నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

8లో




## రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.70 లక్షలు మంజూరు



2లో..

## అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి నిర్మాణం చేసేందుకు నివేదికలు పంపండి

**ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములలో నిర్మాణం చేపట్టి సగంలో ఆగిపోయి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామపంచాయతీకి అద్దెరూపంలో ఆర్థికంగా ఆదాయం చేకూరుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలంలోని యూబీ రోడ్‌లో ఉన్న భవన నిర్మానం చేపట్టి అసంపూర్తిగా వదిలివేయడంతో ఆ భవనాన్ని

# కుమ్మక్కయ్యారు...

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని 66 రైసు మిల్లులకు సీఎంఆర్ పద్ధతిలో అప్పగించింది. మంచి నాణ్యమైన ధాన్యాన్ని 66 మిల్లులకు అప్పగించిన ప్రభుత్వం సీఎంఆర్ రైస్ కోసం నెలల తరబడి ఎదురుచూసినా మిల్లర్లు నేటికి ప్రభుత్వానికి అప్పగించాల్సిన 80,903,06 క్వింటాళ్ల నాణ్యమైన బియ్యాన్ని అప్పగించలేదు. రాష్ట్ర స్థాయి జిల్లా అధికారులు పదే పదే ఒత్తిడి చేయగా 50,007.57 క్వింటాళ్లు మాత్రమే అప్పగించారు. మిగతా బియ్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వం అడిగిన రైస్‌మిల్లర్లలో స్పందన లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం ఎట్టకేలకు టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దించడంతో అసలు మిల్లర్లలో స్పందన లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం ఎట్టకేలకు టాస్క్‌ఫోర్సును రంగంలోకి దించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే ఎప్పుడో అప్పగించాల్సిన బియ్యం గురించి పట్టించుకోని కొన్ని రైస్ మిల్లులను టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేయగా రైస్‌లేదు, కనీసం ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యం కూడా నిల్వలు లేకపోవడంతో టాస్క్‌ఫోర్స్ అధికారులకు దిమ్మతిరిగినట్టయింది. దీంతో మిల్లర్లను నిలదీయడంతో పొంతనలేని సమాధానం చెప్పడంతో పాటు కొందరు పౌర సరఫరాలశాఖ అధికారులకు రూ.కోట్లలో ముడుపులు ముట్టినట్టు చెప్పడంతో విస్తుపోవడం తనిఖీ అధికారుల వంతైంది.

**– రేషన్ బియ్యంతో యథేచ్ఛగా దందా –**

పౌరసరఫరాల శాఖ అధికారులకు ముడుపులు ముట్టచెప్పిన రైసు మిల్లర్లు ఎంచక్కా ప్రభుత్వాన్నే బురిడీ కొట్టించాలని అడ్డంగా దొరికిపోయారు. కొణిజర్ల మండలం లాలాపురం వద్ద ఉన్న ఎస్ఏఆర్ మిల్లులో తనిఖీలకు వచ్చిన రాష్ట్ర విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఆ మిల్లులో బియ్యం లేకపోవడంతో పాటు ధాన్యం కూడా జాడ లేకపోవడంతో జరిగిన అక్రమాన్ని గుర్తించారు. అక్కడి నుండి జిల్లాలోని పేరు మోసిన పలు మిల్లులను తనిఖీ చేయడంతో మిల్లర్ల దందా బయటపడింది. కొందరు మిల్లర్లు టన్నుల కొద్ది చౌకదుకాణం బియ్యంను మిల్లులకు తరలించి ఆ బియ్యాన్ని సన్నగా మార్చి ప్రభుత్వం నుండి వచ్చిన ధాన్యం తాలుకూ బియ్యాన్ని మూడింతల రేటుకు అమ్ముకుంటూ రూ.కోట్లల్లో మరో రకమైన దందాకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఏపి,తెలంగాణలోని పలు ప్రాంతాల నుండి తెచ్చిన చౌక దుకాణం బియ్యాన్ని కేజికి అతి తక్కువ ధరకు తెచ్చి అత్యంత నాణ్యమైన సీఎంఆర్ రైస్‌ను వారికి ఇష్టం వచ్చిన అధిక ధరలకు అమ్ముకుంటున్నారనీ ఇదంతా జిల్లాకు చెందిన కొందరు ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని మిల్లర్లే చెపుతుండటం కొసమెరుపు. కాగా సీఎంఆర్ రైస్ అక్రమాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సీరియస్‌గా ఉన్నారు.

# అంసపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి నిర్మాణం చేసేందుకు నివేదికలు పంపండి

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన పరిశీలించి షాపింగ్ మాల్ నిర్మాణం చేపట్టి భద్రాచలం, ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని, వారికి అవసరమయ్యే సరసమైన ధరలకు దొరికే సామనులు అందుబాటులో ఉంటితే తప్పనిసరిగా భక్తులు కొనుగోలు చేస్తారని, అటువంటి షాపింగ్ మాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని ఆయన అన్నారు. అనంతరం గోదావరి వరదల సమయంలో భద్రాచలం పట్టణంలో చర్ల రోడ్‌లోని సైడ్ డ్రైన్ వాల్, జగదీష్ కాలనీలోని సైడ్ డ్రైన్ వాల్ తెగిపోయి నీరు పరిసర ప్రాంతాలలోకి రావడం వలన ప్రజల ఇబ్బందులు పడుతున్నందున సైడ్ డ్రైన్ వాల్ కొత్తగా నిర్మించడానికి పంచాయతీ రాజ్ ఇంజనీర్లతో ఎస్టిమేట్ వేసి ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని భద్రాచలం ఈవోకు ఆదేశించారు. అలాగే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు జరుగుతున్నందున గ్రామపంచాయతీ సఫాయి వర్కర్లు, శానిటేషన్ సిబ్బంది, తప్పనిసరిగా పరిశుభ్రత విషయంలో జాగ్రత్త వహించి భద్రాచలం పట్టణాన్ని వార్డులు, వీధులను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్మా బాలకృష్ణ సంస్మరణ సభ సందర్భంగా రక్తదానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం ఎంపీటీసీ వర్మా బాలకృష్ణ సంస్మరణ సభ సందర్భంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నాయిగూడెం గ్రామంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో దుమ్ముగూడెం, ఎటపాక మండలాల నుంచి పలువురు నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు వారికి బ్లడ్ డొనేషన్ నిర్వహించారు. రక్తదానం చేసిన వారికి డా.ఎస్.ఎల్.కాంతారావు చేతులమీదుగా షీల్డ్, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఉన్నప్పుడు బాలకృష్ణ చేసిన సేవలను పలువురు జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల వైఎస్సార్‌సీపీ ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, దుమ్ముగూడెం, ఎటపాక మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ క్రీడాకారులు ఎంపిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన బాలుర వసతి గృహంలో జరిగే గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థుల క్రీడా పోటీలలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని క్రీడల కన్వీనర్ సోమశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న బాలికలకు 30వ తేదీన బాలురకు ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు, దుమ్ముగూడెం, చర్ల ఆశ్రమ మరియు కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనుటకు అర్హులని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వసంతం, పీడీలు నాగేశ్వరరావు, వెంకటనారాయణ, జయ, పీఈటీలు, పార్వతి, బాబూరావు, జానకి పాల్గొన్నారు.

## చిన్నారి జాహ్నవిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన పాత్రికేయుడు పల్లింటి రమేష్ కుమార్తె జాహ్నవి గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాజీవ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) నాయకులు మందాల భాస్కర్, దరువు ఎల్లన్న శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా పశువైద్యాధికారి డా.పురందర్**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు సంవర్ధక అధికారి డా.పురందర్ అన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక సిద్ధార్థ కళాశాలలోని విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేబిస్ ప్రాణాంతకర వ్యాధి అని అన్నారు. కుక్క కాటు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కుక్క కరిచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.యం.ఠాగూర్, పశువైద్యసిబ్బంది, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం



**-అక్టోబర్ 01 నుంచి డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద ఉన్న క్రీడామైదానంలో దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం చేసినట్టు అక్టోబర్ 01వ తేదీ నుంచి ప్రారంభం అయ్యే డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను విజయవంతం చేయాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 రోజుల పాటు నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు, మండలాల నుంచి 16 టీములు 240 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండవ బహుమతిగా రూ.30వేల నగదును బహుమతిగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఐపీఎల్ తరహాలో నిర్వహించే ఈ పోటీలను తిలకించి విజయవంతం చేయాలని టోర్నమెంట్ నిర్వహకులు తెల్లం హరి, రేసు శ్రీను, రాము, సుమన్, రఘులు తెలిపారు.

## పరిష్కారం లేని సమస్య లేదు

**జిల్లా జడ్జ్ జి.రాజగోపాల్**

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మంచి మనసుతో ప్రయత్నిస్తే పరిష్కారం లేని సమస్య అంటూ లేదని ఈ పరిష్కారానికి సరైన వేదిక లోక్ అదాలత్ అని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. శనివారం ఉదయం న్యాయసేవ సదన్‌లో న్యాయమూర్తి జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామని కాబట్టి ప్రజలందరిలో ఈ విధానం పట్ల ప్రాముఖ్యం వచ్చిందన్నారు. రెగ్యులర్ కోర్టు విధానంలో ఒక కోర్టులో తీర్పు వచ్చినట్లయితే ఒక పక్షం వాళ్లు గెలిచి మరోపక్షం వాళ్లు ఓడిపోతారని అయితే లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాలు గెలుపొందే అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల ప్రజల్లో సుహృద్భావ వాతావరణం పెంపొందుతుందన్నారు. ఏదైనా కోర్టుకు వచ్చే వివాదాల అంతిమ పరిష్కారం లోక్ అదాలత్ అని ఆయన పునరుద్ఘాటించారు. కొన్ని రోజుల క్రితం ఖమ్మం వరదలతో సతమతయిందని అయినప్పటికి కక్షిదారులు ఉత్సాహంతో లోక్‌అదాలత్ ప్రక్రియలో పాల్గొంటున్నారని ఆయన అభినందించారు. లోక్ అదాలత్‌కు సహకరించిన న్యాయవాదులు పోలీసులు భీమా కంపెనీ అధికారులు ఎక్సైజ్ అధికారులు తదితరులను న్యాయమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాజీమార్గంలో పరిష్కారమైన మూడు కేసులలో కక్షిదారులను అభినందించి వారికి పూలమొక్కలు లోక్ అదాలత్ అవార్డును జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని న్యాయసేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి కె.వి.చంద్రశేఖరరావు సభకు పరిచయం చేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి.వి.అపర్ణ, డి.రాంప్రసాద్‌రావు, ఎం.అర్చనకుమారి, ఎం.కల్పన, కె.దీప, బి.రజినిపై బిందు,ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనానికి భీమా తప్పనిసరి లేకుంటే మూల్యం చెల్లించాల్సి వస్తుంది

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనానికి సరియైన భీమా ఉండాలని లేని పక్షంలో వాహనదారుడే కాకుండా ఇతరులు కూడా తగిన మూల్యం చెల్లించాల్సివస్తుందని ఖమ్మంజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో భాగంగా ఒక రోడ్డు ప్రమాద కేసుని పరిష్కరిస్తూ న్యాయ మూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. 2017వ సంవత్సరంలో జరిగిన ఆటో ప్రమా దంలో ఒక మహిళ హోంగార్డు మృతి చెందిన కేసులో మృతురాలి కుమార్తెకు ఆటో యజమాని రెండు లక్షల 50వేల రూపాయలు చెల్లించిన కేసుని ఆయన పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా లేకపోవటం వల్ల ఇరుపక్షాల వారు నష్టపోయారన్నారు. ఒక వేళ భీమా ఉన్నట్లయితే మృతురాలి కుటుంబానికి రూ.10లక్షలు పైగా పరిహారం ఉండే దన్నారు. భీమా లేకపోవటం వల్ల ఆటో యజమాని డబ్బులు చెల్లించాల్సి వచ్చిందన్నారు.

## విద్యార్థునిల శ్రమదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని చర్ల రోడ్డులో గల టీజీటీడబ్ల్యూఆర్ కళాశాల నందు శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో విద్యార్థినిలు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించడం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ .. వ్యక్తిగత, పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వావ్ సంస్థ కో.ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో.ఆర్డినేటర్స్ సౌజన్య, రాజేశ్వరి, సీఆర్పీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిధుల గోల్‌మాల్ విచారణ ఏది...రూ.13 లక్షలు వసూలు చేశారా...

చం(దుగొండ, సెప్టెంబర్ 28 - (ప్రభాతవార్త):

రాష్ట్రీయ మహిళా కోష్ నిధులపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపకపోవడంతో నిధులు గోల్‌మాల్ అయ్యాయి. వసూలు చేసిన నిధులు కాజేశారా అనే విషయంపై సందిగ్ధం నెలకొంది. చందుగొండ మండలం మహాలక్ష్మీ మహిళా సమాఖ్యకు 2005-06లో ఢిల్లీలోని రాష్ట్రీయ మహిళా కోష్ రూ.50 లక్షలు రుణాలు ఇచ్చింది.ఇ ఈ నిధులు మండలంలోని 23 గ్రామ సమాఖ్యలకు రుణాలుగా ఇచ్చారు. తీసుకున్న రుణాలు నెలనెలా తిరిగి చెల్లించాల్సి ఉండని మండల సమాఖ్య సభ్యులు గ్రామ సమాఖ్య సభ్యులకు చెప్పారు. తీసుకున్న రుణాల్లో 2010 వరకు క్రమం తప్పకుండా చెల్లించారు. రూ.37 లక్షలు వసూలు చేసి ఢిల్లీలోని రాష్ట్రీయ మహిళా కోష్‌కు జమ చేశారు. ఇంకా రూ.13 లక్షలు చెల్లించాల్సి ఉంది. 2011 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రీయ మహిళా కోష్‌కు పైగా చెల్లించలేదు. దీంతో వడ్డీపై వడ్డీ కలిపి రూ.13 లక్షలు కాస్త రూ.45 లక్షలు అయ్యాయి. గ్రామ సమాఖ్యలు



తీసుకున్న డబ్బులు చెల్లించినట్లు చెప్పున్నాయని, ఏపీఎం సంతోష్ చెప్తున్నారు. అయితే రూ.13 లక్షలు ఏమయ్యాయి. విషయం తేలడం లేదు. ఢిల్లీలోని రాష్ట్రీయ మహిళా కోష్ దగ్గర అప్పటి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తంబళ్ల సీతమ్మ, కోశాధికారి శాంతకుమారీలు చెక్కులపై సంతకాలు చేసి రుణాలు తీసుకురావడంతో వారిద్దరికే నోటీసులు వస్తున్నాయి. అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో రుణాలిచ్చిన వారు కోర్టులో కేసు వేశారు. ఢిల్లీ నుంచి పోలీసులు డబ్బుల రికవరీకి పలుమార్లు వచ్చి పోతున్నారు. చదువురాని అధ్యక్షురాలు



సీతమ్మ సంతకాలు చేయమటే చేశానని, తనకు ఇలా జరుగుతుందని తెలియదని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ నిధులపై జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి నిధులు రూ.13 లక్షలు ఏమయ్యాయో తేలపాల్సిన అవసరం ఉందని పలుమార్లు కోరింది. ఈ విషయమై ప్రస్తుత ఏపీఎం సంతోషిణి వివరణ కోరగా... 2011 నుంచి గ్రామ సమాఖ్యల నుంచి రికవరీ అయినట్లు రికార్డుల్లో లేవని, వెళ్లి అడిగితే ఎప్పుడో డబ్బులు చెల్లించాలమని చెప్తున్నారని, ఈ విషయాన్ని డీఆర్‌డీవోకు తెలియజేస్తామన్నారు.

# నేరాలు-దారుణాలు


## 14 కేజీల గంజాయి పట్టివేత



పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 28 - (ప్రభాతవార్త):

పాల్వంచ ఇందిరానగర్ కాలనీ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా స్కూటీ మీద ఇద్దరు మైనర్లు అనుమానాస్పదంగా వ్యవహరించడంతో పోలీసులు తనిఖీ చేశారు. వారి వద్ద 14 కేజీల గంజాయి పట్టుబడింది. ఈ గంజాయిని సీలేరు నుంచి విజయవాడకు తరలిస్తుండగా మార్గమధ్యలో పాల్వంచ పట్టణ అదనపు ఎస్సై రాఘవయ్య తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితులు మైనర్లు కావడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. గతంలో కూడా మైనర్లపై కేసులు ఉన్నాయని చెప్పారు.

## ఉరివేసుకొని పంచాయతీ కార్మికుడు మృతి





ములకలపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):

ఉరివేసుకొని పంచాయతీ కార్మికుడు మృతిచెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న అన్నారం గ్రామానికి చెందిన పొడియం నారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం బహిర్భూమికి అని చెప్పి బయటకు వెళ్ళిన నారాయణ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నివాళులర్పించిన అంజి

పొడియం నారాయణ మృతదేహాన్ని డిసిసి నాయకులు బత్తుల అంజి పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్ళి కుటుంబాన్ని ఆదుకుంటామని అంజి అన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, యూసఫ్, కారం సుధీర్, తిరుపతిరెడ్డి, రవి, రాజేష్, ప్రసాద్, కుంజా రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

బతుకమ్మ పండుగ పురస్కరించుకుని శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. ఆటపాటలతో పాఠశాల కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్ పర్సన్ నిషితశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటితరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలసిన అవసరం మనందరిపైన ఉన్నదని తెలిపారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ తో యుగంధర్ సమావేశం



క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

శనివారం మధ్యాహ్నం ఖమ్మం సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సునీల్‌దత్ ను మర్యాద పూర్వకంగా యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించే అంశంపై ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, లా అండ్ ఆర్డర్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ సిఐ మోహనబాబు తో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని నరేందర్, మహ్మద్ ఆశీప్, యలనాటి కోటేశ్వరరావు, అల్లే సాయికిరణ్, నాళం సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు



ములకలపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):

మండల కేంద్రం ములకలపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఎస్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని, అంకితభావంతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు సమయ పాలన పాటించాలని, ఇంటర దశ ఎంతో కీలకమైందని ఈ దశలో తీసుకునే నిర్ణయాలు మీమీ జీవితాలకు ఎంతో దోహద పడతాయని అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అతహర్ అలీ, రామకృష్ణ, చంద్రమౌళి, చంద్రశేఖర్, రాజేశ్వరి, కుమార్, సుచరిత, రాణి, ముత్యాలు, సతీష్, పుల్లయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా ప్రచురణ

ములకలపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):

త్వరలో జరుగు సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సిద్ధం చేసిన మండలంలోని అన్ని పంచాయతీల ఓటరు తుదిజాబితాను మండల అధికారులు సిద్ధం చేశారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మహాలక్ష్మి మండలంలోని మొత్తం 186 వార్డులకు సంబంధించి ఫోటో ఓటర్ల జాబితాను మండల పరిషత్ నోటీస్ బోర్డులో పొందుపరిచారు. కాగా మండలంలో మొత్తం ఓటర్లు 27632 మంది కాగా అందులో పురుషులు 13753 మంది, స్త్రీలు 14059 మంది ఉన్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## రేబిస్‌పై అవగాహన సదస్సు

వైరా, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పశుసంవర్ధక శాఖ వైరా ఆధ్వర్యంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ మానుకొండ రాకేష్ మాట్లాడుతూ వరల్డ్ రేబీస్‌డే సెప్టెంబర్ 30న ప్రముఖ శాస్త్రవేత్త లూయిపాశ్చర్ మరణించిన రోజున ఆయన సేవలకు గాను 2007 సెప్టెంబర్30న ప్రతి సంవత్సరం ప్రపంచ రేబిస్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, ప్రతి సంవత్సరం 56000 మంది ప్రజలు దీనివలన రేబిస్ అంతం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ర్యాబిస్ వ్యాధి వ్యాప్తి, నివారణ, కుక్క కరిచిన సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు , ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, వైద్య సిబ్బంది రవీందర్, రాకేష్ పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండు

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

పోలీస్ విధి నిర్వహణలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న క్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ విధులను ఆటంక పర్చిన శ్రీను అనే వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు ట్రాఫిక్ ఏసీపీ బాణాల శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ నెల 25న పాత బస్టాండ్ ప్రాంతంలో విధుల్లో ఉన్న పోలీస్‌లపై అతను వ్యవహరించిన తీరును పురస్కరించుకొని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 312 కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారని పేర్కొన్నారు.

## నూతన ఎంఈవోను సన్మానం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

కొణిజర్ల, ,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కొణిజర్లలోని నూతన ఎంఈవోగా పదవి బాధ్యతలు చేపట్టిన అబ్రహాంని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ తరుపున శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్స్‌కు సంబంధించిన పలు విషయాలను వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్, మాధవరెడ్డి, నర్సింహారావు, అలోసియస్ స్కూల్ సిస్టర్ జౌళి, మేరీ సిస్టర్, యమునా, ఏ రామారావు తదితరులు పాల్గొన్నారు




## ఆల్‌పెన్షనర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

భద్రాచలంరటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీన వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగావయో వృద్దులను గౌరవిస్తూ శాలువాలతో, పూలదండలతో, బొకేలతో సన్మానించనున్నట్లు తెలియజేశారు. కావున పెన్షనర్‌లు, వయోవృద్ధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఎంవీఎస్ నారాయణ, డివిజన్ గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, నాయకులు సుబ్బయ్యచౌదరి, రాజబాబు, శివప్రసాద్, నాళం సత్యనారాయణ, బీ.రాజు, సుధాకర్‌రెడ్డి, అక్కయ్య, పంపన సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, బీ.నరసింహారావు, దుర్గాప్రసాద్, కే.జగన్మోహన్‌రావు, నిర్మలానందం తదితరులు ఉన్నారు.

## సెల్ టవర్ పనులను అడ్డుకున్న ప్రజలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని గత కొంతకాలంగా స్థానిక ప్రజలు ఆందోళన చేస్తునానరు. ఈ క్రమంలో అధికారులకు రిప్రజెంటేషన్‌లు ఇచ్చారు. టవర్ నిర్మాణాన్ని నిలిపివేస్తామని అధికారులు హామీ సైతం ఇచ్చారు. టవర్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నిర్మాణ పనులు మళ్ళీ మొదలుపెట్టిన సందర్భంలో స్థానిక ప్రజలు గ్రామాపంచాయతీ అధికారులకు తెలియజేయగా పంచాయతీ సిబ్బంది వచ్చి పనులను అడ్డుకోగా కంపెనీ ప్రతినిధులు అడ్డుకునే వారిపై, పంచాయతీ సిబ్బందిపై, స్థానిక ప్రజలపై కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి సంబంధిత సెల్ కంపెనీ వారితో మాట్లాడిన సందర్భంలో ఇది మీకు సంబంధం లేదని, జిల్లా అధికారులు అనుమతి ఇచ్చారని, మీరు అడ్డుకుంటే మీపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడినట్లు ప్రజలు పేర్కొన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జగదీష్ కాలనీలో ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకుని సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సీపీయం పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్ తదితరులు డిమాండ్ చేశారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు గ్రామంలో పేకాట స్థావరాలపై శుక్రవారం రాత్రి పోలీసులు పేకాట స్థావరాలపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పోలీసులు పది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,72,060ల నగదును, 11 సెల్‌ఫోన్స్, ఒక కారు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# రాష్ట్రీయ రహదారుల మరమ్మత్తులు ఎన్నడో ..?

**-అధ్వానంగా రహదారులు**

**-స్వయంగా ఎమ్మెల్యే మాట్లాడినా .. పనులు చేయరా ..**

**-మండిపడుతున్న ప్రజలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మిల్లు సెంటర్ నుంచి సారపాక వరకు రాష్ట్రీయ రహదారి అడుగుకో గుంత పడడంతో వాహనదారులు ఇబ్బందులకు గుర్తించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బీ శాఖ డీఈకు చరవాణి ద్వారా రెండు రోజుల్లో ఈ రహదారి మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందించి తీరు పట్ల ఆ రోజు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఇక్కడ వరకు బాగే ఉన్నప్పటికి నేడు మండల ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 23వ తేదీన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న 68వ ఎస్ఎఫ్ జోనల్ స్థాయి స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ క్రీడా పోటీల అనంతరం ఎమ్మెల్యే స్వయంగా పాత్రికేయులకు ఆర్ అండ్ బీ డీఈతో మాట్లాడడం జరిగిందని, రెండు రోజుల్లో రాష్ట్రీయ రహదారి మరమ్మత్తు పనులను చేస్తారని తెలిపారు. కానీ నేటికి ఆ రాష్ట్రీయ రహదారి మరమ్మత్తులను మాత్రం ఆ శాఖ అధికారులు చేయలేదు. దీంతో ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఎమ్మెల్యే చెప్పిన నో రెస్పాన్స్ పట్ల మండిపడుతున్నారు. రాష్ట్రీయ రహదారులు మరమ్మత్తులు ఎన్నడూ చేస్తారో అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తులు చేయకపోవడంతో తరుచూ వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ రోడ్డు మరమ్మత్తు చేయాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డుపై ఉన్నతాధికారులు ఇకనైనా దృష్టి సారించి, రోడ్డు మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**-న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రాజీ మార్గమే రాజమార్గమని భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు. శనివారం కోర్టు ఆవరణలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీ.చైతన్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ .. రాజీ పడినటువంటి ఇరు వర్గాలు గెలిచినట్టేనని, సమయం ఆదా చేసుకున్నట్లేనని వివరించారు. 900ల కేసులు పరిష్కారం అయ్యాయని, బ్యాంకు కేసుల్లో రూ.8153వేలు, సుమారుగా రూ.3లక్షల వరకు ప్రభుత్వంకు రుసుము వసూలు అయ్యిందని వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, పట్టణ సీఐ సంజీవరావు, లోక్ అధాలత్ మెంబర్ మల్లేష్, ఎస్‌బీఐ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## డివిజన్ లెవెల్ క్రీడలకు విద్యార్థుల ఎంపికకై కసరత్తులు

భద్రాచలం ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు జూనియర్, సీనియర్ బాల బాలికలకు డివిజన్ లెవెల్ క్రీడల సెలక్షన్ నిర్వహి ంచడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జూనియర్స్‌లలో బాల బాలికలు 14 సంవత్సరాలలోపు వయసు ఉండి, ఎనిమిదో తరగతి చదువుతూ ఉండాలని, పుట్టినరోజు సర్టిఫికేట్ 2011 సంవత్సరము కలిగి ఉండాలని, సీనియర్స్ బాలబాలికలు 17 సంవత్సరాలలోపు వయసు ఉండి 2008 డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలని ఆయన అన్నారు. ఈనెల 29న బాలికలకు, 30వ తేదీన బాలురకు డివిజన్ లెవెల్ ఎంపికలు చేయడం జరుగుతుందని, ఈ ఎంపికలను ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రతి పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు మాత్రమే రావాలని, డివిజన్ లెవెల్ ఎంపికలకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ఇల్లందు డివిజన్‌కు బుగ్గ వెంకటేశ్వర్లు, రాంబాబు, దుమ్ముగూడెం డివిజన్‌కు నాగేశ్వరరావు, వసంత్, పాల్వంచ డివిజన్‌కు సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, మణుగూరు డివిజన్‌కు కల్తీ వెంకటేశ్వర్లు, దమ్మపేట డివిజన్‌కు సున్నం రామారావు, నాగేష్ ఇన్చార్జులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు తప్పనిసరిగా డివిజన్ లెవల్ క్రీడలలో విద్యార్థులు పాల్గొనే విధంగా చొరవ చూపాలని ఆయన అన్నారు.

## పూర్వ విద్యార్థులు సాధించిన ఘనతను అందుకోవాలి

**-ఇంటర్‌మీడియట్ జిల్లా ఇంచార్జ్ అధికారి బీ.సులోచనరాణి**

**-దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్సాహంగా ప్రెషర్స్ డే**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు సాధించిన ఘనతను విద్యార్థిని, విద్యార్థులు అందుకోవాలని, రాష్ట్ర స్థాయిలో దుమ్ముగూడెం కళాశాలకు ఒక గుర్తింపు ఉందని ఇంటర్మీడియట్ జిల్లా ఇంచార్జ్ అధికారి బీ.సులోచనరాణి తెలిపారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ప్రెషర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సపాదించాడని, అదే స్పూర్తితో విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ర్యాంకును సాధించాలని తల్లిదండ్రులు, గురువులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా అత్యున్నత స్థాయిని అధిరోహించాలని ఆమె విద్యార్థులకు తెలిపారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ... కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహాకారాలు అందిస్తానని దుమ్ముగూడెం మండలంలో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని, విద్యార్థులకు ఉపయోగపడేలా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను సమకూర్చే బాధ్యత తీసుకుంటానని విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం పలువురు అతిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రెషర్స్‌డే సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, టీజీవో అధ్యక్షుడు వెంకటపుల్లయ్య, జిల్లా కళాశాలల ప్రిన్సిపల్స్‌ల అధ్యక్షుడు ఎన్.శేషుబాబు, కార్యదర్శి శంకర్‌రావు, టీజేఎల్ఏ జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.కుర్షిద్ అహ్మద్, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 అధ్యక్షుడు నందికొండ వెంకన్న, 711వ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, దుమ్ముగూడెం కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.



# గడపగడకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుస్తా

## - బస్తీ రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాం
## - మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రక్రియ మొదలైంది
## - రూ.4.50 కోట్లతో రింగురోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయి
## - అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కూనంనేని





*కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని బస్తీ రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల రహదారి కష్టాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 3,4,23,32,33,34 వార్డుల్లో రూ.4.50 కోట్ల డీఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్లు, పారునకల అబివృద్ధి పనులకు శనివారంఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. హెడ్డాఫీస్, మహిళా కాలేజీ సెంటర్ నుంచి పాత కొత్తగూడెం మీదుగా బైపాస్ రోడ్డు వరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు పాత కొత్తగూడెంలో శంకుస్థాపన చేశామన్నారు. మహిళా కాలేజీ నుంచి బైపాస్ వరకు నిర్మించే రోడ్డుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఒకింత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రూ.9.20 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.4.50 కోట్లతో రింగురోడ్డు నిర్మాణానికి అనుమతులు లభించాయని, అదే విధంగా పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, పరిసర ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన పలితంగా అధికార యంత్రాంగం అందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించామన్నారు. వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తరహాలో పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలను జంట నగరాలుగా అభివద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలోనే జిల్లాను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలిపేందుక కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, తహసీల్దార్ పుల్లయ్య, ఆర్అండ్‌బీ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్, ధర్మరాజు, బండి నరసింహా, సుజాత, విజయ్, పరమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, సత్యభామ, మమత పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే మంత్రి ఇంటిపై ఈడీ దాడులు

## - ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు- కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటాం
## - విలేఖరుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
రాజకీయ కక్షతోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో చేతులు కలిపి ఈడీ దాడులకు పాల్పడుతోందని, ఇలాంటి చర్యలకు తాము భయపడేది లేదని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండలంలోని ఎదురుగడ్డలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ కక్షతోనే రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఈడీ దాడులకు దిగిందని, ఇది ఈడీ దాడులను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని, పార్టీలోని ముఖ్యులపై ఈడి దాడుల ద్వారా పార్టీని దెబ్బతీయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కాని, కార్యకర్తలు కానీ ఇక్కడ ఎవరు బెదరడానికి వీల్లేదని, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ దాడులను తామంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, లేళ్ల వెంకటరెడ్డి, తూము చౌదరి, మోత్కూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, ఎండీ రజాక్, కాసుల వెంకట్, కూచిపూడి జగన్, మసూద్, పూనం శ్రీను, రాజేంద్ర ప్రసాద్, మంగీలాల్, అక్బర్, గుగులోత్ కృష్ణ, మాలోత్ బలరాం, పెద్దబాబు, గౌస్, ఎమ్మెల్యే పీఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల క్రీడా పోటీలకు రామచంద్ర విద్యార్థులు




*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరిగే అంతర్ కళాశాల క్రీడా పోటీలకు మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు బయల్దేరి వెళ్లారు. ఈ నెల 29 నుంచి వచ్చేనెల 1వ తేదీ వరకు వరంగల్‌లోని కిడ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, వైస్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు, పీడీ వెంకట్‌లు వారిని అభినందించి వరంగల్‌కు సాగనంపారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
పోషణమాసం సంబురాల్లో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపల్లి సెక్టార్ చాతకొండ గ్రామంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. తల్లులకు అవసరమైన పోషకాహార ప్రాముఖ్యతతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీ డే కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సెక్టార్ సీడీపీవో లక్ష్మీప్రసన్న, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మంత్రిపై బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

### - పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులను ఖండిస్తున్నాం



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తూ దేశంలోని కాంగ్రెస్ సీఎంలను, మంత్రులనే కాక బీజేపీ వ్యతిరేక విపక్ష నాయకులను భయపెట్టేందుకు ఈ విధంగా కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు నూకల రంగారావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ... కర్ణాటకకు చెందిన నాయకులు డీకే శివకుమార్‌పై, కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మీద కూడా ఈడీని ఉసిగొలిపి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని, దీని వల్ల కాంగ్రెస్‌కు ఏ విధమైన నష్టం చేయలేరని, రానున్న హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పెంకి శ్రీనివాసరావు, కట్టా సోమయ్య, రాము నాయక్, షేక్ దస్తగిరి, సాంబయ్య, చాంద్, హుస్సేన్ నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, వేమా రాంబాబులు పాల్గొన్నారు.

## భయభ్రాంతులకు గురి చేయడానికే బీజేపీ ప్రభుత్వం ఈడీ దాడులు



*పాల్వంచ, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజామోద కార్యక్రమాలను చూసి ఓర్వలేని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు చేయించిందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంత్రి ఇంటిపై ఈడీ దాడులను నిరసిస్తూ శనివారం పాల్వంచలోని పొంగులేటి క్యాంపు కారానయలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ దాడులను తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రతిపక్షాల ముఖ్య నాయకులపై దాడులు చేయించి లొంగదీసుకోవాలని ప్రయత్నించడం పరిపాటి అయిందని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా పొంగులేటిపై దాడులు చేయించి ఏమీ చేయలేక భంగపడ్డారని అన్నారు.

దేశంలో నానాటికీ బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. ఈ సమావేశంలో జాలె జానకీరెడ్డి, కొండం వెంకన్న, సాదం రామకృష్ణ, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, వై.వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, నల్లమల్ల సత్యం, చాంద్‌పాషా, నరహరి, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్‌రావు, పాబోలు నాగేశ్వరరావు,. చింతా నాగరాజు, పులి సత్యనారాయణ, చౌగాని పాపారావులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన డీఆర్డీవో



<u>*చంద్రుగొండ, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
చంద్రుగొండ మండలం రావికంపాడులో ఈజీఎస్ ద్వారా చేపట్టిన సమీకృత క్షేత్రాన్ని శనివారం కొత్తగూడెం డీఆర్డీవో విద్యాచందన సందర్శించారు. నిజాంపట్నం కోటయ్య అనే రైతు 32 కుంటల భూమిలో మునగసాగు చేశాడు. మునగతోట సాగుకు ఈజీఎస్ ద్వారా లక్ష రూపాయలు ఇచ్చారు. దీంతో మునగతోటలో అంతర్గత పంటగా చిక్కుడు, బెండ, కాకర పంటలు వేశాడు. పెనినసంగ్ వైరుకు సొర చెట్టుని వేశాడు. దీంతో సాగు, పది గేదెలు, వాటికి పశుగ్రాసం పెంచుతున్నాడు. ఈజీఎస్ నిధులతో సాగు చేస్తున్న మునగతోటను పరిశీలించి రైతు కోటయ్యను డీఆర్డీవో విద్యాచందన అభినందించారు. ఆమెతో పాటు ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఉన్నారు.,

## టీడీపీ ఎమ్మెల్యేను చట్టపరంగా శిక్షించాలి



<u>*చంద్రుగొండ, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:*</u>
డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని చింపిన టీడీపీ ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజుపై చట్టపరంగా శిక్షించాలని మాలమహానాడు మండల నాయకులు బడుగు శంకర్, దారసి రామారావులు డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్లమండలం వీరులపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న ఫ్లెక్సీని అమానుషంగా చించివేసిన ఘటన దారుణమని, ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంగి బాలకృష్ణ, బడుగు గణేష్, లక్ష్మణ్‌రావు, తాళ్లపల్లి ముక్తేశ్వరరావు, దాసరి వెంకటేష్, తలారి అరవింద్, కొండా వంశీలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి మిత్రబృందం ఆర్థిక సాయం



<u>*జూలూరుపాడు, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
మండలంలోని సాయిరాతండాకు చెందిన బానోత్ నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మిత్రులు ఆర్తిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తనతో పాటు 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదివిన వారంతా తమ స్నేహితుడి అకాల మరణానికి చింతిస్తూ ఆయన కుటుంబానికి ఎంతో కొంత సాయపడాలని ఆలోచనతో శనివారం వారి ఇంటికి వెళ్లారు. అతని భార్య రుక్మిణి, ముగ్గురు కుమార్తెలకు రూ.38 వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సురేష్, పెండ్యాల నరేష్, పోలూరి నరేష్, ఏదులాపురం నరసింహారావు, హలావత్ నరసింహారావు, మాదినేని సతీష్, లక్ష్మీప్రసన్న, విజేత, మహాలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

## పట్టణంలో హిందువుల ర్యాలీ




<u>*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో టీటీడీ వారి మహాప్రసాదమైన లడ్డూ తయారీలో అపచారం జరిగిన కారణంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ర్యాలీ నిర్వహించారు. గణేష్ టెంపుల్ నుంచి పాత డిపో సూపర్ బజార్ మీదుగా బస్టాండ్, పోస్టాఫీస్, జీవీ మాల్ మీదుగా విద్యానగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు మహా ప్రదర్శన నిర్వహించారు.

## పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం



<u>*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహిసూనత సోమవారం పదవీ విరమణ చేస్తున్న అధికారి వల్లూరి వెంకట దుర్గాప్రసాద్‌ను అధికారులు సన్మానించారు. గత 36 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో ఉద్యోగం నఇర్వహించి పదవీ విరమణ పొందుతున్నందున వారికి ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సన్మానించి శాలువ కప్పి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, ఇంజనీర్లు శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, ఎండీ సత్తార్‌పాషా పాల్గొన్నారు.

## పొంగులేటిపై ఈడీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం



<u>*చుంచుపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అతని కుటుంబంపై ఈడీ దాడులను ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు సేవ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ 9 నెలల పాలనను జీర్ణించుకోలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ఈడీ దాడులు చేపిస్తుందని అన్నారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం 2014 నుంచి 14 సంవత్సరాలుగా ఈడీని కక్ష పూరితంగా ఉసిగొల్పుతుందని అన్నారు. 25 సంవత్సరాలుగా ప్రముఖ కాంట్రాక్టర్‌గా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారన్నారు. ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. కాంగ్రెస్ నేతలు కంచర్ల చంద్రశేఖర్‌రావు, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, మేరెడ్డి జనార్థన్‌రెడ్డి, మండె వీర హనుమంతరావు, తోట దేవీప్రసన్న, పీతాంబరం, చీకటి కార్తీక్, పూనెం శ్రీను పాల్గొన్నారు.

## పంచాయతీ తుది ఓటరు జాబితా విడుదల

<u>*దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*</u>
త్వరలో జరుగు సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సహాయ జిల్లా ఎన్నికల అధారిటి ఎంపిడిఓ నోటీస్ బోర్డులో ఓటరు జాబితాను ప్రచురించారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు గాను త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024కు సంబంధించి మొత్తం ఓటర్లు 43,835 ఉండగా ఇందులో పురుషులు 21046, మహిళ ఓటర్లు 22789 ఉన్నట్లు అదికారులు తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## సింగరేణిలో మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



<u>*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
తాము గత అనేక సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో ఉద్యోగాలు చేసుకుంటూ మా కుటుంబాలను పోషించుకుంటున్నామని, మేము ఈ ఉద్యోగాల మీదనే ఆధారపడి జీవిస్తున్నామని బాధితులు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. తాము అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెడికల్ అన్‌ఫిట్ అయి రెండు సంవత్సరాల సర్వీస్ ఉన్నంక దిగిపోయామని, మారుపేర్ల వల్ల తమ పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, మారుపేర్ల విజిలెన్స్ పెండింగన కేసుల బాధితుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమస్యపై యాజమాన్యంతో చర్చించి మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చూస్తానని, మీకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సభ్యత్వ నమోదుకు మహిళల నుంచి విశేష స్పందన

<u>*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
జిల్లాలో గత 13 రోజులుగా నిర్వహిస్తున్న మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అన్ని వర్గాల మహిళల నుంచి విశేష స్పందన లభిస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. దేశవ్యాప్తంగా ముమ్మరంగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు సాగుతోందని, తెలంగాణలో ప్రస్తుతం లీడింగ్‌లో భద్రాద్రి జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు మహిళా కాంగ్రెస్ సభ్యులు 300 నుంచి వెయ్యి సభ్యత్వాలు ప్రతీ ఒక్కరూ చేయాలని కోరారు.



## మహాదర్నాను జయప్రదం చేయండి

<u>*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*</u>
సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట ఈ నెల 30వ తేదీన జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ పిలుపునిచ్చారు. సింగరేణికి ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థ ఆర్థిక పరిస్థితి, నికర లాభాలు, కార్మికుల లాభాలపై వాటాపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి పథకానికి ఇన్‌కం ట్యాక్స్ రీయంబర్స్‌మెంట్ అమలు చేయాలని, కార్మికఉల గుర్తింపు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు నెరవేర్చాలని, కొత్తగూడెం, రామగుండం, శ్రీరాంపూర్ ఏరియాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య శాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ జరిగే ఈ ధర్నాలో యూనియన్లకు అతీతంగా కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## స్వామివారికి సర్వాంగాభిషేకాలు



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఉదయం ఏడుగంటలకు భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. విజయవాడకు చెందిన కుప్ప వెంకటశ్రీనివాసరావు దంపతులు అలివేలుమంగ అమ్మవారికి రూ.రెండులక్షల విలువైన ముత్యాల కవచ అలంకారం తయారుచేయించి సమర్పించారు. ఈ అలంకారాన్ని దేవస్థానం ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ చేతులమీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన భక్త కల్యాణంలో పుణ్యదంపతులు పాల్గొన్నారు. అనంతరం 400మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం స్వామివారిని పల్లకిలో గిరిప్రదక్షణ గావించారు.

## మాణిక్యమ్మకు నివాళులర్పించిన కమల్‌రాజ్



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో జంగం పెద్దవీరయ్య తల్లి మాణిక్యమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె దశదినకర్మలు శనివారం జరిగాయి. మాణిక్యమ్మ చిత్రపటానికి మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్‌రెడ్డి, వంబి సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, రామకోటయ్య, కోట శ్రీనివాసరావు, భాస్కరరెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, రామిరెడ్డి, వెంకటనారాయణ, పవన్, నాగేశ్వరరావు, సత్యం, రవి, వెంగళరావు, నాగేశ్వరరావు, బాలాజీ, యాకోబు, మోక్షం, భాస్కర్, బాలరాజు, సగ్గుర్తి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

## చుంచుపల్లి ఎంఈవోగా బాలాజీ



చుంచుపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త: చుంచుపల్లి మండల ఎంఈవోగా బి.బాలాజీ నియమితులయ్యారు. బాలాజీ నోడల్ ఆఫీసర్‌గా ఉంటూ ఎంఈవోగా నియమితులయ్యారు. రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఎంఈవోగా పదవి రావడంతో ఉపాధ్యాయులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలు అందజేశారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ఈ రోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ ,సేవాదళ అధ్యక్షుడు ఆదూరి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, పత్తిపరపు సంగయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు కోట దేవిడ్, ఆదిమూలంశ్రీనివాసరావు, రావిరాల సత్యనారాయణ, దూదేకుల జానీ, మొదలగువారు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ హృదయ దినోత్సవం



మధిర సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ప్రపంచ హృదయ దినోత్సవాన్ని మాటూరుపేట ప్రభుత్వ డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో ఆస్పత్రిలో సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఎక్సర్‌సైజ్, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పు దాన్యాలు, పీచు పదార్థాలు కలిగిన కూరగాయలను ఎక్కువగా వాడటం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ఎక్కువ బరువు ఉన్నవారు రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవడం వలన గుండె జబ్బులు బారిన పడకుండా ఉండవచ్చు అని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఎకో బ్రిక్స్ తయారీ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, స్వచ్ఛతాహీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పంచాయతీల్లోని పంచాయతీ, కార్యదర్శులు ఎకో బ్రిక్స్ తయారీ చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, ఎంపీవోలు తమ మండలాల్లోని పంచాయతీల్లో సెప్టెంబర్ 30వ తేదీలోపు ఎక్కువ మొత్తంలో ఎకో బ్రిక్స్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎక్కువ మొత్తంలో ఎకో బ్రిక్స్ తయారు చేసిన పంచాయతీలను మండల స్థాయి టీమ్ సభ్యులైన ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం సభ్యులు ధృవీకరించి ఫోటోలతో డీఆర్‌డీఏ కార్యాలయానికి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ మొత్తంలో ఎకో బ్రిక్స్ తయారు చేసిన పంచాయతీ కార్యదర్శులను అక్టోబర్1న ఐడీవోసీలో సన్మానించి మెమెంటో అందజేస్తామన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తలసేమియా ఆస్పత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం ప్రభాతవార్త నగరంలో గల తలసేమియా ఆస్పత్రిని శనివారం చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ సందర్శించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులు కిందట రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు, తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సేకరించిన రక్తాన్ని తలసేమియా ఆస్పత్రికి అప్పజెప్పారు. అందుకు గాను ఆస్పత్రి యాజమాన్యం కూరపాటి కిషోర్‌ను శాలువకప్పి సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సన, ఆస్పత్రి సిబ్బంది అభిషేక్, నరేష్, మల్లేష్, సుగుణ,నిర్మల,భద్రమ్మ, లక్ష్మీ, సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ దామాల పుల్లయ్యకు ఘన సన్మానం



బోనకల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త బోనకల్ ఎంఇఓగా ఇటీవల పదోన్నతి పొందిన దామాలపుల్లయ్యను ఎంఇఓ కార్యాలయంలో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ తన పరిమితులకు అనుగుణంగా మండలంలో ఉన్న పిల్లల హక్కులకు భంగం కలగకుండా చేపట్టే కార్యక్రమాలన్నింటికి తమశాఖ తరుపున ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ మండలంలో పని చేస్తున్న రోజుల నుంచి విద్యాశాఖ తరుపు నుంచి పుల్లయ్య అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇపుడు ఎంఇఓగా పదోన్నతి పొందిన పుల్లయ్య ఆధ్వర్యంలో మండలం బాలల స్నేహపూర్వక మండ లం గా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు కరుణ, అరుణ, నరసమ్మ,గురవమ్మ పాల్గొన్నారు.

## చిన్నమండవ స్కూల్‌లో టై బెల్ట్, ఐడీ పంపిణీ

చింతకాని,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని చినమండవ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంబేద్కర్ సేవా సమితి గ్రూపు వారి సహకారంతో టై, బెల్ట్, ఐడి విద్యార్థులకు శనివారం పంపిణీ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి వీరపనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉండి మీరు కూడా ఏసేవా కార్యక్రమాలు చేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే గ్రామంలోని యువత ముందుకు వచ్చి విద్యార్థుల కొరకు టై, బెల్ట్, ఐడి కార్డు ఇచ్చిన అంబేద్కర్ సేవా సమితి వారి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, చినమండవ జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, వీరభద్రరావు, అంబేద్కర్ సేవా సమితి గ్రూప్ సభ్యులు గుండ్ల రాంబాబు, గుడిది పిచ్చయ్య, పర్సగాని నాగేశ్వరరావు, షేక్ రజాని, అలూన్లంరి వీరబాబు, స్కావెంజర్ మోదుగు పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.70 లక్షలు మంజూరు

**-ప్రభాతవార్తకు స్పందన**

**-నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**




**మధిర సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మధిర పట్టణంలో ప్రధాన రహదారిగా ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆర్ఓబి మరమ్మత్తుల కోసం రూ.70 లక్షలను మధిర శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. ఈ మేరకు విడుదల చేసిన జీవోను మధిర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా శనివారం విడుదల చేశారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మధిర పట్టణాన్ని పట్టించుకోకుండా మధిర మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేసిందన్నారు. ప్రజల్ని దోచుకోవడమే తప్ప మధిర పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు నెలల్లోనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం ,పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడుపుట కోసం పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. మధిర పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ఆర్ఓబి మరమ్మత్తుల కోసం రూ.70 లక్షల నిధులు వెంటనే విడుదల చేయడం జరిగిందన్నారు రెండు రోజుల్లోనే పనులు మొదలుపెడతారు అని అన్నారు. మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజ్‌నిర్మాణం కోసం రూ.120 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది, అలాగే మండలంలో లింకు రోడ్ల కోసం రూ.320 కోట్లు మంజూరు చేయటం, మహిళా సాధికారా లక్ష్యంగా ఇందిరమ్మ డైరీ నిర్మాణం చేయటం కోసం కృషి చేస్తున్నారన్నారు. మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ సిటీగా అభివృద్ధి చేయటం కోసం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్ఓబి మరమ్మత్తుల కోసం 70 లక్షల రూపాయలు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, ఆదూరి శీను, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, షేక్ జహంగీర్, బాజీ, బిట్రా ఉద్దండయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాల నూతన భవన సముదాయంను పరిశీలించిన డీపీవో

**అక్టోబర్ 2న ప్రారంభానికి సన్నాహాలు...**




**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని అవిసవోడు గ్రామంలో ఐటీడీఏ రూ. 35కోట్ల నిధులతో చేపట్టిన నిర్మాణపు పనులు పూర్తియ్యాయి. కాగా ఏకలవ్య పాఠశాల నూతన భవన సముదాయం ప్రారంభానికి సంబంధించిన శనివారం జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత అధికారులు సందర్శించి పాఠశాల భవనాలను పరిశీలించారు. అక్టోబర్ 2న జిల్లా కలెక్టర్ ప్రారంభించే విధంగా జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. వాటర్ విద్యుత్ ఇతర సౌకర్యాలను పరిశీలించడంతో పాటు స్వల్ప పనులు ఏమైనా ఉంటే పూర్తి చేసేలా సంబంధిత కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. అదే విధంగా పాఠశాలకు సంబంధించి డాక్యుమెంట్లను భవనాన్ని గ్రామ పంచాయితీకి అప్పగించేలా చర్యలు చేపట్టారు. అదే విధంగా విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత తరగతి గదులు మౌలిక వసతులు ఇతర ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో రవీంద్రప్రసాద్, రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ భుక్యా రమణ, పంచాయితీ కార్యదర్శులు కొండపల్లి అనిల్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**కరకగూడెం,ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరాచారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చందులాల్ పాఠశాల సమయంలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా వీడియోలు చూస్తున్న ఓ వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సదరు ఉపాధ్యాయుడుపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వేటు పడింది.

# కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రికారెడ్డి**



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కక్షిదారులు క్షణికావేశంలో పెట్టిన కేసులకు సంబందించి లోక్ అదాలత్‌లో రాజీ పడితే కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చని లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. శనివారం కోర్టులో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో బాగంగా ఆమె మాట్లాడుతూ కోల్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యం క్షణికావేశంలో పెట్టుకున్న పోలీసులు రాజీపడదగిన మనోవర్తి, గృహహింస, చెక్‌బౌన్స్, ప్రామిసరి నోటు కేసులకు సంబందించి ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీపడ్డట్లైతే ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందన్నారు. రాజీపడి కేసులను పరిష్కరించుకుంటే కక్షిదారులకు సమయం వృథాకాకుండా ఉంటుందన్నారు. ఒక సారి లోక్ అదాలత్‌లో తీర్పు వస్తే అది హైకోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. కక్షిదారులు గ్రామస్థాయిలో రాజీ చేసుకున్న కేసులకు చట్టబద్ధత ఉండదన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ ద్వారా రాజీపడితే చట్టబద్ధత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్, న్యాయవాదులు, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు సింగరేణి ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి క్రీడాపోటీలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. శనివారం సింగరేణి క్రీడావ్రైదానంలో మణుగూరు, ఇల్లెందు ఏరియాల స్థాయి క్రీడల ప్రారంభంలో బాగంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఒత్తిడి నుంచి దూరం కావచ్చని, శరీర దారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రోజు వారి విధులతో బాగంగా ప్రతి రోజు అర్థగంట తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగుల సంక్షేమంకై క్రీడలను నిర్వహిస్తుందన్నారు. యువ ఉద్యోగులు క్రీడలపై ఆసక్తిని కనబరిచి ఏరియాకు మంచి పేరును తీసుకురా వాలన్నారు. మొదటి రోజు లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం నాయకులు యాదగిరి, క్రీడల గౌరవకార్యదర్శి సాయిస్వరూప్, సమన్వయకర్త రమేశ్‌సింగ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి

**-జిల్లా పరిషత్ సీవో చంద్రశేఖర్**




**గుండాల, ప్రభాతవార్త:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా పరిషత్ సీవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండలంలో ఆయన పర్యటించారు. ముందుగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో బాగంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండలంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. గుండాల గ్రామపంచాయితీ వారు ఏర్పాటు చేసిన పూల వడవను ఊరచెరువులో వదిలారు. గుండాలలో ఏకోబ్రిక్‌తో నిర్మిస్తున్న గద్దెను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛత వల్ల జరిగే లాభాల, నష్టాను వివరాఇంచారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని ఫలితంగా ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంల మండల అభివృద్ధి అధికారి శాంసుందర్‌రెడ్డి, ఏపీ రవితేజ, ఉపాధిహామీ అధికారులు గ్రామపంచాయితీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# విహారయాత్రను సంపూర్ణంగా వినియోగించుకోవాలి

## విహారయాత్రను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్




**ఖమ్మం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** విహార యాత్రను విద్యార్థినులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పులిగుండాల అభయారణ్యం(కనకగిరి గుట్టలు)కు వెళుతున్న కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థినీల విహార యాత్రను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటామని, పర్యాటక ప్రదేశాలను అభివృద్ది చేసుకోవడం,వాటి విశిష్టతను నలుగురికి తెలిపేందుకు భాగంగా విద్యార్థులను వైల్ట్‌లైఫ్ టూరిజంకు పంపుతున్నామన్నారు. మన దగ్గర ఉన్న అద్భుతమైన ప్రాంతాల విలువ మనం తెలుసుకోవాలని మన జిల్లాలో ఉన్న కోట, చారిత్రక ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ రోజు విద్యార్థులు నేచురల్ టూరిజం క్రింద పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) వైల్డ్ లైఫ్ పరిశీలనకు వెళ్లుతున్నారని అన్నారు. నేడు విహారయాత్రకు వెళ్తున్న విద్యార్థినులు యాత్రను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, యాత్ర నుంచి ఏం నేర్చుకున్నాం అనే అంశాలపై ప్రతి విద్యార్థిని రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, జిల్లా పశు సంవర్దక శాఖ అధికారి వేణు, మనోహర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి బి.సుమన్‌చక్రవర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. స్థానిక మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ ఆల్ భారత్ ఫోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ సంస్థ నిర్వహించిన కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు కరాటే మెడల్స్‌ను పొందారు కటా, స్పారింగ్, కరాటే బెల్ట్ టెస్ట్ పోటీల్లో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన అభయ్ కృష్ణ, వర్షిత్, యక్షిత్, శ్రీతన్వి, నిరూప, రిషాన్‌జాదవ్, మనీష్, ఆధ్యా, ధన్విశ్రీ,సాత్విక్, యశస్విని, కీర్తన,శ్రీయ, దీపక్, పునర్వి తదితరులు పలు రకాల కరాటే బెల్టులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కరాటే మాస్టర్ ఎర్ర నరేష్, ఉపాధ్యాయులు శనివారం ప్రత్యేకంగా అభినందించారు.



# వివి పాలెం సొసైటీకి ఉత్తమ అవార్డు

## - డిసిసిబి ఛైర్మన్ దొండపాటి

**రఘునాథపాలెం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు శనివారం వి.వెంకటాయపాలెం సొసైటీని ఉత్తమ అవార్డు కింద ఎంపిక చేశారు. ఈ సొసైటీలో అప్పులు పెంపుదల డిపాజిట్లు, గోల్డ్ లోన్లు, వ్యాపారాలు, సొసైటీలను నష్టాలనుంచి తగ్గించడంలో విశేష ప్రతిభ కనపర్చారని పేర్కొన్నారు. పాత బకాయి వసూళ్లలో ఎ,బి కేటగిరీలకింద అవార్డులు, ప్రశంసా పత్రాలు సంఘ కార్యాలయంలో ఛైర్మన్ రావూరి సైదుబాబును కార్యదర్శి అయితగాని తిరపతిరావును శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసియంస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిఇవో వి. వసంతరావు, డిసివో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రలతో విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



## ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో పులిగుండాల అభయారణ్య విహార యాత్రలో పాల్గొన్న జిల్లా టూరిజం అధికారి బి.సుమన్ చక్రవర్తి

**ఖమ్మం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** విహారయాత్రలతో విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా టూరిజం అధికారి బి.సుమన్ చక్రవర్తి అన్నారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో జిల్లాలోని పులిగుండాల అభయారణ్యం విహారయాత్రలో టూరిజం అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారి మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని, పచ్చని కొండలు, చిక్కని అటవీ ప్రాంతం, ఆహ్లాదకరమైన వాతావరణానికి తోడు పక్షుల కిలకిలరావాలతో సందడిగా ఉండే పులిగుండాల ప్రాజెక్టు సందర్శనగా విహరయాత్ర శనివారం చేపట్టినట్లు తెలిపారు. పెనుబల్లి మండలం బ్రాహ్మళకుంట గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో గిరిజన రైతుల భూములు సాగు అవసరాల నిమిత్తం కొండల నడుమ పులిగుండాల సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, పులిగుండాల ప్రత్యేకతల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ ప్రాజెక్టు కొండల నడుమ అటవీ ప్రాంతంలో ఉండడంతో సాగునీటి అవసరాలు తీరుస్తూనే, పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని పర్యాటక అధికారి తెలిపారు. విహార యాత్రలో ఎంత సేపు చూసినా తనివితీరని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, విద్యార్థినులు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, ఎన్ఎస్ఎస్ పిఓ జి.కుమార స్వామి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్యామలా దేవి, శైలజ, గాయత్రి, సింధు, ఫారెస్ట్ బీట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం

## ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక పురస్కారం

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ఖమ్మానికి చెందిన ప్రముఖ సాహితి సంస్థ వురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా అందించనున్న పురస్కారాల ప్రధానోత్సవం సభ ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద,భోగోజు ఉపేందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో జాతీయ స్థాయి కథలు, కవితల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో మొదటి బహుమతిని ఎస్‌వికె సంహితనాయుడు, ద్వితీయ బహుమతిని కంచర్ల శ్రీనివాస్, తృతీయ బహుమతిని వై.మంజులత గెలుచుకున్నారని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను మాచిరాజు కామేశ్వరరావు, పొత్తూరి సీతారావురాజు గెలుచుకున్నారని తెలిపారు.వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో మొదటి బహుమతిని నాంపల్లి సుజాత, ద్వితీయ బహుమతిని చిందం రమేష్, తృతీయ బహుమతిని పొత్తూరు సీతారామరాజు గెలుచుకున్నారని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను డాక్టర్ ర్యాలీ శ్రీనివాస్, అవ్వారు శ్రీధర్‌బాబు గెలుచుకున్నారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందించనున్నట్లు తెలిపారు. ఈ 6వ వార్షికోత్సవం పురస్కారాల సభలో సాహితి ప్రియులు, అభిమానులు, కవులు రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నేడు గువ్వా గోరింకతో బాలు యుగళ గీతాంజలి ఈన



**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** గాన గంధర్వులు డాక్టర్స్ ఎస్పీబాలు సుబ్రమణ్యం వర్ధంతిని పురస్కరించుకొని మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ వారి ఆధ్వర్యంలో బాలు యుగళ గీతాంజలి ఈ నెల 29న ఆదివారం భక్తరామదాసు కళాక్షేత్రంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కొదుమూరు రమేష్‌బాబు శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ గాయనీ గాయకులు బాలు పాటలతో అలరించనున్నారు. ప్రముఖ గాయకులు ఎస్వీ రమణ, వివి రెడ్డి ఆకుల గణపతిరాజు, ఆరేపల్లి పున్నయ్య, గాయనీమణులు మాలతి నాయుడు, కీర్తి స్వప్న కీర్తన తమ గాన మాధుర్యంతో ప్రేక్షకులను రంజింప చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ప్రముఖ కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రముఖ గాయకులు వివిరెడ్డి ఆర్గనైజర్ నాగసాయి సింగర్, నగేష్, పేరం నవీన్ కుమార్లు పాల్గొన్నారు.




# ఈ నెల 29, 30న విద్యార్థులకు డివిజన్‌లెవెల్ క్రీడలకు ఎంపికలు

**- భద్రాచలం ఐటీడీఏపీవో బి.రాహుల్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*

ఈ నెల 29, 30తేదీల్లో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలలు, వసతిగృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల్లో డివిజన్‌లెవెల్ క్రీడలకు ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏపీవో బి.రాహుల్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీల్లో జూనియర్స్‌కు 14సంవత్సరాలలోపు వయస్సు ఉండి 8వ తరగతి చదువుతూ ఉండాలని, బర్త్ సర్టిఫికెట్ 2011 సంవత్సరానిది కల్గి ఉండాలని అన్నారు. సీనియర్లకు 17సంవత్సరాలలోపు వయస్సు ఉండి 2008 సంవత్సర బర్త్‌సర్టిఫికెట్ ఉండాలని ఆయన అన్నారు. ఈ ఎంపికలకు ప్రతి పాఠశాల నుంచి 15మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మాత్రమే రావాలన్నారు. స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, ఏ డివిజన్ వారు ఆ డివిజన్‌లోనే ఉదయం 9గంటలకు రిపోర్ట్ చేయాలని ఆయన తెలిపారు. ఏఎస్‌వోలు ఎవరిపరిధిలో వారు ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు డివిజన్‌లెవెల్ ఎంపికలో పాల్గొనే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులకు, కోచ్‌లకు తెలియజేయాలన్నారు. ఖచ్చితంగా డివిజన్‌లెవెల్



ఎంపికలకు విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. మణుగూరు డివిజన్‌కు కల్తి వెంకటేశ్వర్లు, ఇల్లందు డివిజన్‌కు బుగ్గ వెంకటేశ్వర్లు, రాంబాబు, దుమ్ముగూడెం డివిజన్‌కు నాగేశ్వరరావు, వసంత్, పాల్వంచ డివిజన్‌కు సుబ్రమణ్యం, వెంకటనారాయణ, దమ్మపేట డివిజన్‌కు సున్నం రామారావు, నగేష్ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్లు తప్పనిసరిగా డివిజన్‌లెవెల్ క్రీడల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా చొరవచూపాలని ఆయన తెలిపారు.

## మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు బీజేపీ కుట్ర

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు, సోదాలు నిర్వహించడం బీజేపీ, బీఆర్‌ఎస్‌పార్టీల కుట్రలో భాగమేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల లోపాయకార ఒప్పందం నేపధ్యంలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ రైడ్స్ అని అన్నారు. ఆరెండు పార్టీల కుట్రలో భాగమే ఈడీ దాడులని, 2014లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 96శాతం ప్రతిపక్షాలమీద దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాజకీయంగా లబ్ధిపొందడానికి ప్రతిపక్ష పార్టీల నేతలపై బీజేపీ అక్రమకేసులు బనాయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అక్రమకేసులను రాజ్యాంగబద్ధంగా ఎదుర్కొంటామని ఆయన తెలిపారు.

## పోషణ మాసోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఏజీహెచ్‌ఎస్ నందు శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు సీడీపీవో పి.జయలక్ష్మి భద్రత, పోషణ, ఆరోగ్యం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుశీల, హైమావతి, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు విశ్రాంతిగదులు ఏర్పాటుచేయాలి

**- టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్లలో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో అన్ని గనులు, డిపార్టుమెంట్ల మహిళా ఉద్యోగులను కలిసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమంపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆయా గనులు, డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకొని విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని కోరారు. యాజమాన్యానికి వినతిపత్రం అందజేసేందుకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, మురళీకృష్ణ, వినయ్‌కుమార్, మైపా జనార్ధన్, బత్తుల శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శనివారం మహాకవి నవయుగకవిచక్రవర్తి, సమసమాజ నిర్మాణ స్ఫూర్తిప్రదాత, తెలుగు సాహితీలోకంలో దిగ్గజంగా నిలిచిన గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ పొక్కిలి భాస్కర్‌రావు, బుర్గుల సతీష్, నవీన్, నవీన, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ మహాజనసభపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

**- అక్టోబర్ 17న మహాజనసభ నిర్వహిస్తాం**

**- నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి**

*అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



పీఏసీఎస్ మహాజనసభపై తప్పుడు ప్రచారం మానుకోవాలని నెల్లిపాక పీఏసీఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మొండికుంటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 26న మహాజనసభ కోరం పూర్తికానందున తిరిగి మరల వచ్చేనెల 17న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహాసభపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రైతులందరికీ వ్యవసాయ పనులు ఉండడంవలన సభకు రాలేకపోయామని రైతులు తెలిపినట్లు ఆయన అన్నారు. 2023-24 ఆడిటిరిపోర్టుపై, మల్లెలమడుగులో ఉన్న ఎరువులగోదాముకు ఫంక్షన్‌హాలుగా మార్చడానికి తీర్మానం చేయనున్నట్లు, సంఘం కార్యాలయానికి సంబంధించిన నెల్లిపాక బంజరలోని ఎకరం 30కుంటల భూమిపై కూడా తహశీల్దార్‌కు ఫిర్యాదుచేయడం జరిగిందని, ఆభూమిని సర్వేచేసి అప్పగించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఇందుకు సంబంధించి అక్టోబర్‌లో జరిగే మహాజనసభలో తీర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులే కార్యాలయంలో ఉన్నటువంటి రికార్డులను వీడియోతీసి సోషల్‌మీడియాలో పెట్టి పాలకవర్గాన్ని బద్నాం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముందుముందు పీఏసీఎస్‌ను బద్నాంచేసే పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సంఘం సీఈవో వెంకట్, పాలకవర్గ సభ్యులు తునికేసి సుధాకర్‌రెడ్డి, బోడి వెంకన్న, నరసింహారావు, నరసింహులు, నాగమణి పాల్గొన్నారు.

## ఈడి దాడులు బిజెపి రాజకీయ కుట్ర

**కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి**

*పినపాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



ప్రజా నాయకుడు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసాల్లో జరుగుతున్న ఈడి దాడులు బిజెపి ఆడుతున్న రాజకీయ కుట్రలో భాగమేనని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంత్రి పొంగులేటి అభిమాని ఉడుముల రవీందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఇ.బయ్యారంలో మాట్లాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా తనవంతు బాధ్యతను పోషిస్తున్న మంత్రి పొంగులేటిపై ఈడి దాడులు చేయడం కేంద్రంలో ఉన్న బిజెపి రాజకీయ కుట్ర అని అన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకుని తమ ప్రతిపక్షంలో ముఖ్య నాయకులపై దాడులు చేసి బిజెపి భయ పెట్టాలని చూస్తోందన్నారు. రాజకీయ వ్యతిరేక పక్షాలపై నిరంతరం దాడులు చేయడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకుని బిజెపి ఆడుతున్న నాటకాలు రాష్ట్ర, దేశ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, రాబోయే కాలంలో బిజెపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజల మధ్యన ఉంటూ ప్రజా ఆశీస్సులతో మంత్రి పొంగులేటి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. అందరి మన్ననలు పొందుతున్నారనే కారణంతోనే ఈడి దాడులు చేసిందన్నారు. ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నేతల నైతిక ధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను మోడీ, అమిత్‌షా ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ తరుపున ఆయన డిమాండ్ చేశారు.

## ఆదర్శనగర్‌లో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఆదర్శనగర్ గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ శివకుమార్ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, పార్వతి, హిమబిందు, అరుణ, రవి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరదముంపు సమస్య పరిష్కరించాలి

**- సింగరేణి సివిల్ చీఫ్‌కు సామాజిక కార్యకర్త వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :*



మణుగూరు పట్టణంలో వరదముంపు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మణుగూరు ఏరియా పర్యటనకు వచ్చిన సింగరేణి సివిల్ చీఫ్ సూర్యనారాయణకు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీవర్షానికి మణుగూరు ఏరియా నుంచి పట్టణానికి భారీవరదనీరు వచ్చిందని ఇండ్లల్లోకి వరదనీరు రావడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వరద నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థినిల పట్ల వెకిలి చేష్టలతో

### అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు

### చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల ఆందోళన





వైరా, సెప్టెంబర్28,ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఓ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పదవికి కళంకం తెస్తూ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. విద్యార్థినిల ప్రైవేటు పార్ట్ టచ్ చేస్తూ పైశాచికానందం పొందాడు. సదరు ప్రధానోపాధ్యాయుడు వెకిలి చేష్టలు శృతిమించడంతో విద్యార్థినిలు విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు శనివారం మధ్యాహనం పాఠశాలలో ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు పాఠశాల నుంచి పరారయ్యాడు. వైరా మండలంలోని పాలడుగుప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చావా శ్రీనివాసరావు గత సంవత్సరకాలంగా ఈపాఠశాలలు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాసరావు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు తెలిసింది. పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిసూనత విద్యా వ్యవస్థకే మాయని మచ్చలా నిలిచాడు. విద్యార్థులను బూతులు తిడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయుడు చేష్టలకు విసిగిన విద్యార్థినిలు తల్లిదండ్రులకు గ్రామస్థులు వివరించారు. దీంతో వారు పాఠశాలకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ విషయానినన ముందుగానే పసిగట్టిన ప్రధానోపాధ్యాయుడు ముందుగానే పరారయ్యాడు. తల్లిదండ్రులు ఆందోళన విషయం తెలుసుకున్న ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు పాలడుగు పాఠశాలకు హుటాహుటిన చేరుకొని ఆఫీస్ రూమ్‌లో మాట్లాడుతుండగా తల్లిదండ్రులు ఆ రూమ్‌కి తాళం వేసి ఆందోళన చేశారు. వెంటనే డిఈవో వచ్చి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈవోను నిర్బంధం చేసిన విషయం తెలుసుకున్న వైరా సిఐ ఎన్.సాగర్ పాలడుగు చేరుకొని ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులను శాంతింపజేసి గదికి వేసిన తాళాన్ని తీయించారు. ఎంఈవో ద్వారా విషయాలు తెలుసుకున్న డిఈవో సోమశేఖరశర్మ పాఠశాలకు చేరుకొని అసలు విషయాన్ని విద్యార్థులను ఒక దశలో తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు. ఒక దశలో తల్లిదండ్రులు పాఠశాలలోని కుర్చీలు, బల్లలను విరగ్గొట్టారు. కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోకుంటే తాము ఎంతటి ఆందోళనకైనా సిద్ధమని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. వైరా పోలీసులు ప్రధానోపాధ్యాయుడు చావా శ్రీనివాసరావుపై పోక్సో కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

## శరన్నవరాత్రోత్సవాలకు సిద్ధమవుతున్న మారెమ్మ ఆలయం



కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ దసరా వరకు జరగబోయే శ్రీదేవీ శరన్నవరాత్రులకు మండల కేంద్రంలోని యన్ఎస్పి క్రాస రోడ్డులో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ దేవి ఆలయం సిద్ధమవుతున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగ మల్లేశ్వరరావు, మరియమ్మ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో పది రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. తొలిరోజు గురువారం పాడ్యమి రోజున లేత గులాబీ చీరతో శ్రీ బాలత్రిపుర సుందరి దేవి అలంకరణతో పూజలు మొదలవుతాయని తెలిపారు. 2వ రోజు గాయత్రీదేవి అలంకరణకి నారింజ రంగు చీర, తదియ రోజు అన్నపూర్ణాదేవిగా గంధం రంగు చీర అలంకరిస్తామని, చవితి రోజు బంగారు రంగు చీరతో లలితా త్రిపుర సుందరీగా భక్తులు పూజలు అందుకోనున్నందని తెలిపారు. మహాచండి రూపంలో పంచమి రోజున ఎరుపు రంగు చీరతో దర్శనమిస్తుందని, 6వ రోజు గులాబీ రంగు చీరతో మహాలక్ష్మీదేవిగా, సప్తమి దినాన సరస్వతీదేవి మూల నక్షత్రం అలంకరణతో స్వచ్ఛమైన తెలుపు రంగు చీరతో, 8వ రోజు ఎరుపు రంగు చీరతో దుర్గాదేవిగా, తొమ్మిదవ రోజు మహిషాసురమర్ధిని దేవి నీలం రంగు చీరతో, విజయదశమి రోజున ఆకుపచ్చ రంగు చీరతో శ్రీ రాజరాజేశ్వరిదేవిగా పూజలు అందుకుంటుందని కావున భక్తులు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలనందు పాల్గొని దేవి కృపాకటాక్షాలు పొందాలని, ప్రతి కుటుంబం దేవీ ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుతున్నట్లు తెలిపారు.

## మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు సిగ్గుచేటు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ప్రజా క్షత్రంలో ఎదుర్కొనలేకనే ఈడీ దాడులను మోడా చేయిస్తున్నారని దాడులను చేయించడం సిగ్గుచేటని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇల్లెందు కాంగ్రెస్ నాయకులు దళితరత్న మేకల శ్యామ్‌మాదిగ అన్నారు. పేదల పక్షపాతి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఉన్న ప్రజాధరనను చూసి ఓర్వలేక, ఎదుర్కొనలేకనే మోడీ ఈడీ దాడులను చేయిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో ఏ ఒక్క భాజపా నాయకుడిపై ఈడీ దాడులు జరిగాయా అన్ని ప్రశ్నించారు. దేశంలో అత్యంత అవినీతి పరులు భాజపా నాయకులే అని అన్నారు. భాజపా పెద్దలకు ఈడీ దాడులు చేయించడం, అసత్య ఆరోపణలు చేయడం పరిపాటుగా మారిందని ఇలా బెదిరిస్తే బెదిరేది ఎవ్వరూ లేరని పొంగులేటి కడిగిన ముత్యంలా బయటపడుతారని అన్నారు. ప్రజల నుంచి పొంగులేటిని ఎవ్వరూ దూరం చేయలేరని ఆయన ప్రతిష్టకు ఎటువంటి భంగం వాటిల్లదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని మోడీ సర్కారు అవహేళన చేస్తుందని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## సన్మాన సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



వైరా, సెప్టెంబర్28,ప్రభాతవార్త:

వైరాలో ఆర్యవైశ్య మండల నాయకులు సమావేశం శనివారం మిట్టపలల్లి రాఘవరావు అధ్యక్షతన నిర్వహించారరు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అభినందన సభకు విచ్చేసి విజయవంతం చేసిన స్థానిక శాసనసభ్యులు ఆర్యవైశ్య సోదరీసోదరీమణులు అందరికిఇ ఆర్యవైశ్య ప్రముఖులకు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది. అమరజీవి పొట్టి శ్రీరాలు తెలుగు విశ్వవిద్యాలయం పేరును యధావిధిగా కొనసాగించాలా సంఘ నాయకులు అంతా కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి వినతిపత్రం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించామని గ్రంధి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలపాలైన వెంపటి రంగారావుకు ఆర్థిక సహాయం చేయాలని ఆర్యవైశ్య సంఘ నాయకులకు మిట్టపల్లి రాఘవరావు సూచించారు. సంఘ నాయకులంతా కలిసి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అనుమోలు భాస్కర్‌రరావు,గ్రంధి ప్రవీణ్‌కుమార్, తాటికొండ రాము, రాయల నారాయణ, మైలవరపు శ్రీను, బండారు కృష్ణారావు, కొణతాలపల్లి రాజారావు, మిట్టపల్లి సుబ్బారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య

తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



పత్తి పంటకు అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి, తల్లాడ ఏఓ యం.డి తాజుద్దీన్‌లతో కలిసి పత్తి పంటలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల వలన కొంత మంది పొలాల్లో బ్యాక్టీరియా, ఎండాకు తెగులు ఆశించినట్లు గమనించినట్లు జరిగిందని, ఈ తెగుళ్ళ లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ సాయి కుమార్, మురళీకృష్ణ, రైతులు కె. నాగేశ్వరరావు, వి. రవికుమార్, సైదులు, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రోగులకు పాలు పండ్లు పంపిణీ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పగడాల నాగరాజు పుట్టినరోజును పురస్కరించుకుని పంపిణీ చేశారు. యాదవ మహాసభ ఇల్లెందు మండల అధ్యక్షుడు పుట్ట ఉపేందర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా అనాథాశ్రమంలో పిల్లలతో కలసి కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు భోజనాలను సైతం ఏర్పాటు చేశారు. పగడాల నాగరాజు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో, జీవితంలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో విర్ల శ్రీకాంత్, వెంకటనర్సు, లింగరాజు, మహాసభ ఇల్లెందు మండల మహిళా విభాగం అధ్యక్షరాలు పుట్టా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

హమాలీలకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని హమాలీ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సెప్టెంబర్ 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వస్తువులకు సంబందించి ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హమాలీల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. నిత్యం బరువులు మోయం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని పాలకులు మారుతున్నా వారి సమస్యలపై మాత్రం స్పందించడం లేదన్నారు. హమాలీలకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలను అందించాలని వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్ర బిక్షం, ఇరుపరాజు, గొగ్గెల మల్లేశం, సురేశ్; చరణ్, భాస్కర్, బాబురావు, నరేశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ర్యాలీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:




స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో బాగంగా ఏకల్ అభియాన్ ఆచార్యులచే స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ గాయత్రి పరివార్ డాక్టర్.సతీశ్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం పట్టణంలోని ఆమ్‌బజార్, ప్రధాన రహదారుల మీదుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని ప్రజా ఆరోగ్యంకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు పెద్దపీఠ వేస్తున్నాయన్నారు. ప్రజలు సైతం భాగస్వామ్యమైనప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ అంచల్ ఉపాద్యక్షుడు అప్పల రాజు, హరిలాల్ నాయక్, టేకులపల్లి, ఇల్లెందు మండలాల ఆచార్యులు పాల్గొన్నారు.

# హిందూధర్మ పరిరక్షణకు అందరూ తరలిరావాలి

**- హిందూ ఐక్యవేదికన ఆధ్వర్యంలో**

**జిల్లా కేంద్రంలో మహాప్రదర్శన**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ తరలి రావాలని, తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ హిందూ ఐక్య వేదిక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న గణేష్ టెంపుల్ నుంచి విద్యానగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు ర్యాలీ జరిగింది. సనాతన హిందూ ఐక్యవేదిక నాయకులు కొబ్బరికాయ కొట్టి గణేష్ టెంపుల్ వద్ద కొబ్బరికాయలు కొట్టి ర్యాలీని ప్రారంభించారు. ఎంజీరోడ్ మీదుగా రైతుబజార్, సూపర్‌బజార్, అండర్ బ్రిడ్జి, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్, జీవీమాల్ నుంచి విద్యానగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... లడ్డూ తయారీలో అపరాధం జరిగింది. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి. జై శ్రీరాం... జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. హిందువులందరూ చైతన్యవంతులై ఆంజనేయ సైన్యంలాగా తరలి రావాలి. తిరుపతిలో లడ్డూ తయారీలో జరిగిన అపరాధం అందరికీ తెలిసిందని, జిల్లా ప్రజలందరూ హిందూ చైతన్యం కోసం తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఏ ప్రాణానికి కూడా హానీ కలగకుండా, ఇబ్బంది కలగకుండా నడుచుకోవడమే హిందూ ధర్మం. కానీ తిరుపతి లడ్డూ తయారీలో అపరాధం చేశారు. ఇది ఊహించలేని పాపం. ఇకమీద ఎన్నడూ ఇలాంటి అపరాధం జరగకుడదు. మనం పూజించే శ్రీరామచంద్రుడు, వెంకటేశ్వర స్వామి, కృష్ణుడు ఇలా అందరూ దేవుళ్ల ధర్మమార్గంలోనే నడిచారని, మనం కూడా ధర్మ మార్గంలోనే నడాలని అన్నారు.

# దేశాన్ని మోడీ కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నాడు....

**పోరాటాలతోనే సామ్రాజ్యవాద దోపిడీ అరికట్టగలం...-జమిలి ఎనినకలు నిర్వహించటం అసాధ్యం...**

**పాతర్లపాడు గ్రామం పోరాటాల చరిత్ర కలిగినది...-పాతర్లపాడు సీపీఎం శాఖ మహాసభలో నున్నా**

*చింతకాని, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*





దేశాన్ని కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టి అమ్ముతున్నాడని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సీపీఎం శాఖ మహాసభకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. తొలుత సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత నేత సీతారం ఏచూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చసిన సభలో నున్నా మాట్లాడుతూ.... దేశంలో ప్రజలందరికీ ఆర్థిక సమానత్వం సామాజిక సమానత్వం రావాలంటే పోరాటాలతోనే సాధ్యమని అన్నారు. దేశంలో సామ్రాజ్యవాద దోపిడీ మరింత పెరిగిందని దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు పాల్పడుతుందన్నారు. దళితులపై గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని, మహిళలపై హింసలు పెరుగుతున్నాయని వారు తెలిపారు. అనంతరం కవులు, కళాకారుల పైన నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు. వీటన్నింటిని సమర్ధంగా ఎదురుకోవాలంటే ఎర్రజెండా పోరాటాలు బలోపేతం చేయాలన్నారు. అంతే కాకుండా జెమిలి ఎన్నికల విధానాన్ని తీసుకొచ్చి దేశాన్ని ఆదోగతి పాలు చేస్తున్నటువంటి బీజేపీ మతోన్మాద పార్టీని అంతమొందించేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. అనేక పోరాటాలు చేసిన ఘనత పాతర్లపాడు గ్రామంలో సీపీఎం ఎర్రజెండా పార్టీ చేసిందని క్రమశిక్షణ కలిగినటువంటి కార్యకర్తలు నాయకులు ఈ గ్రామంలో ఉన్నారని ఆయన సూచించారు. అనంతరం పాతర్లపాడు సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కాటబత్తిని వీరబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు సామినేని రామారావు, ఆపార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకిరాములు, కొండ్రు జానకిరామయ్య, తోటకూరి వెంకటనర్సయ్య, ఆలస్యం రవి, టీఆర్ఎస్ నాయకులు సామినేని అప్పారావు, సీపీఐ నాయకులు తాళ్ళూరు యాదగిరి, పంగ గోపయ్య, నెలూన్లరు రామకోటయ్య, నెల్లూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యం

*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



గర్భిణీలకు, బాలింతలకు అప్పుడే పుట్టిన చిన్నారి నుండి తల్లులకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెల్లడించారు. శనివారం ఆర్‌బి గార్డెన్‌లో మహిళ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు అనంతరం పౌష్టికాహారం అందజేశారు. మాసోత్స వాల కార్యక్రమం సిడిపిఒ నిర్మల అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతిప్రజల్వన చేసి మాట్లాడుతూ గర్భిణీ దగ్గర నుండి పిల్లలకు ఐదేళ్ళు నిండే వరకు గుడ్లు, ఆకు కూరలు, పండ్లు, పౌష్టికాహారం అందించడంలో ఐసిడిఎస్ చొరవ చూపాలని, ప్రధానంగా గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీ మహిళలను చైతన్యవంతం చేయాలని కోరారు. కల్లూరు ప్రాజెక్ట పరిధిలో మాసోత్సవాల కార్యక్రమం అద్భుతంగా చేస్తున్నారని అభినందించారు. ఈ గర్భిణీ మహిళలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమంలో కీలకంగా మారారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ ఐసిడిఎస్‌తో లయన్స్ క్లబ్ భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగిందని, శ్రీమంతాల కార్యక్రమంలో తమ సంఘం భాగస్వాములు కావడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం. చంద్రమౌళి, ఎస్సై బి. కొండలరావు, డిటి వనజ, గిర్దావర్ ఎం భాస్కర్, నాయకులు దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## హమ్మయ్య.. బరువు పెరిగా...

*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



హమ్మయ్య.. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బరువు పెరిగానని ఎస్సై బి. కొండలరావు అన్నారు. శనివారం ఆర్‌బి గార్డెన్‌లో మహిళా స్త్రీశిశు సంక్షేమం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మట్టా రాగయయి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలు ఎంత బరువు ఉన్నారో తెలుసుకోవడం కోసం వెయింగ్ మెషిన్ ఏర్పాటు చేశారు. మెషిన్ ఖాళీగా ఉండగా ఎస్సై బరువు చూసుకుంటుండగా సమీపంలో ఉన్న నాయకులు ఎన్ని కిలోలు పెరిగారని ప్రశ్నించగా బరువు పెరిగానని సమాధానం ఇచ్చారు తప్ప ఎన్ని కిలోలని చెప్పలేదు. తల్లాడ వాతావరణం ఎస్సైకు అనుకూలంగా ఉందని అక్కడున్న నాయకుల వ్యాఖ్యానించగా ఎస్సై చిరునవ్వు సందించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## జాతీయ లోక్‌అదాలత్‌లో 4313 కేసులు పరిష్కారం

**- సత్వర న్యాయానికై లోక్ అదాలత్**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*

ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని, సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌ద్వారా 4313 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని చెప్పారు. రాజీ మార్గంలో నడిచిన వారే సమాజానికి మార్గదర్శకులని, వారు అభినందనీయులని అన్నారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌కు విశేష స్పందన వచ్చింది. ఎస్‌బీఐ బ్యాంకు కొత్తగూడెం సౌజన్యంతో కక్షిదారులకు పులిహోర, మంచినీటిని అందించారు. క్రిమినల్ కేసులు 2462, మోటార్ యాక్సిడెంట్ కేసులు 26 కాగా వాటి ద్వారా రూ.1,46,95,000 రికవరీ చేశారు. బ్యాంకు రికవరీ కేసులు 77 , సైబర్ క్రైమ్ కేసులు 42 కలిపి మొత్తం జిల్లా వ్యాప్తంగా 4313 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో జడ్జిలు భానుమతి, రామారావు, సాయిశ్రీ, శివనాయక్, న్యాయవాదులు, బ్యాంకుల మేనేజర్లు, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యావస్థకు మూలస్తంభం ఉపాధ్యాయులే

**- కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశంలో ఎంఈవో ప్రభుదయాళ్**



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*

విద్యావ్యవస్థకు మూల స్తంభం ఉపాధ్యాయులే అని, విద్యారంగ అభివృద్ధికై, విద్యార్థుల ఉన్నతులకై సాధ్యమయ్యే రీతుల్లో కృషి చేయాలని కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్ అన్నారు. కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన రామవరం, కూలీలైన్ కాంప్లెక్స్‌ల పరిధిలోని మొత్తం 20 ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంల ప్రత్యేక సమావేశం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం అన్ని వివరాలు ఆన్‌లైన్‌లోనే అని, ప్రతీరోజు అడిగే సమాచారాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో పంపించాలని, విద్యారంగానికి ప్రాథమిక విద్యా స్థాయి తొలిమెట్టు కావున అన్ని సామర్థ్యాలతో అందించి కృషి చేయాలన్నారు. చిన్న నిర్లక్ష్యం విద్యార్థులను వెనుకబాటుకు గురి చేస్తుందన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారీ మాట్లాడుతూ... రిపోర్టులు క్రమంగా పంపకపోతే జిల్లా స్థాయి నివేదికల సమర్పణ ఆలస్యమవుతోందన్నారు. ఇప్పుడు అన్ని మండలాలకు నూతన ఎంఈవోలు వచ్చినందున వ్యవస్థ గాడిన పడుతుందన్నారు. నాస్, ఎఫ్ఎల్ ఎన్ లీప్, ఎఫ్ఆర్ఎస్, ఎండీఎం తదితర పథకాల పట్లవాటి అమలు పట్ల పూరినత శ్రద్ద వహించాలన్నారు. ఏదైనా లోపం జరిగితే హెచ్‌ఎం కారకులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్, కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలి...

**కారేపల్లి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండలం మాణిక్యారంలో ఐద్వా సమావేశం కరపటి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ... మహిళా సంఘాలకు గతంలో పావలవడ్డీ, అభయహస్తం ద్వారా పిల్లలకు ఉపకార వేతనాలు అందేవన్నారు. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్దన్తానని హామీ ఇచ్చిందని, రూ. 2లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని తెల్పిందన్నారు. వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



నెలకు తెల్లరేషన్ కారడ్డు ఉన్న ప్రతి మహిళకు రూ. 2,500లు, కూలీలకు ఏడాదికి రూ. 12వేలు చెల్లిస్తామన్న హామీలు కార్యరూపం దాల్చలేదన్నారు. బీజేపీ కేంద్రం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పట్ల ఆ పార్టీ ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూడటం, మహిళలపై లైగింగదాడులు చేయటం మితిమీరిందన్నారు. గుజరాత్‌లో ఒక అడుగు ముందుకేసి అత్యాచారం, హత్య చేసిన దోషులను జైలు నుండి విడుదల చేయటం వంటి చర్యల ద్వారా మహిళలను నాగరిక ప్రపంచానికి దూరం చేస్తుందన్నారు. మహిళలు తమ హక్కుల సాధనను పోరాటాలతోనే సాధ్యమన్నారు. ఐద్వా కారేపల్లి మండల మహాసభ అక్టోబర్ 1న మాణిక్యారంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాణిక్యారం గ్రామ ఐద్వా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర జ్యోతి, సునీతలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మీ, ఎడవల్లి వెంకమ్మ, బూసరాజు, రామనర్సయ్య, సుభద్ర, ప్రమీల, రమ్య, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కాంగ్రెస్ ఫ్లెక్సీ ధ్వంసం-కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**కొణిజర్ల, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
కొణిజర్లలోని బస్వాపురం క్రాస్‌రోడ్డు అంబేద్కర్ సెంటర్‌లో గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టిన విక్రమార్క,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఫోటోలతో కూడిన భారీ ఫ్లెక్సీఎని ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు సానుభూతిపరులు ఫ్లెక్సీని ధ్వంసం చేసిన సంఘటన వద్దకు వచ్చి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్రధానంగా కొణిజర్ల సెంటర్‌లో ఇటువంటి సంస్కృంతి ఏనాడు లేదని, ఇటువంటి సంఘటనలను ప్రోత్సహించటం సరైనది కాదని, దుండగులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్ష వేస్తే భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కావని, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తాము దీన్ని మంత్రులతోపాటు శాసనసభ్యులు రాందాస్



నాయక్‌ల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై సూరజ్ కేసుఉ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల కేంద్రమైన కొణిజర్లతో పాటు పలు గ్రామాల్లో కీలక కాంగ్రెస్ నాయకులు ఉన్న ఈ సెంటర్‌లో ఇటువంటి ఘటనలు జరగటం పట్ల పలువురు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు సానుభూతి వరులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ నేత కొనకంచి మోష, నాయకులు పోతురాజు ప్రసాద్, గుడివాడ వెంకటేశ్వర్లు,



పోతురాజు సురేష్, పత్తిపాటి సంసోను, కాసిమల్లా సుధాకర్, కొనకాల జయరాజు, కాలవకట్ల వెంకటరత్నం, చింతల రామలక్ష్మణులు, కిన్నెర వెంకటేశ్వర్లు, కిన్నెర రాధ, నరేష్, యామాల ప్రసాదు, బూర్గు ఏలేసు, అశోక్, తంబళ్ళ జాన్, సురేష్, కిన్నెర ప్రసాదు, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనలో పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే, సావిత్రిపూలే ఆదర్శ బాటలో పయనిద్దాం...

**కొణిజర్ల, ,సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
మండలంలోని ఎల్లన్ననగర్ గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటీ కార్యదర్శి యాత్ర రమేష్ అధ్యక్షతన జ్యోతిరావుపూలే, సావిత్రి పూలే చిత్రపటానికి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి యాత్ర రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో వైరా డివిజన్ నాయకులు గోగుల సోములు మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 24 నుండి 30వరకు సత్యశోధకు సమాజ్ స్థాపించి 152 సంవత్సరాలు సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తూ కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. 1873లో సెప్టెంబర్ 24న స్థాపించిన సాంఘిక సంస్కరణ సమాజం అణగారిన వర్గాల వారికి శూద్రులకు దళితులకు ముఖ్యంగా మహిళలకు విద్య సాంఘిక హక్కులు రాజకీయ చైతన్యం కలిగించటమే ఈ సత్యశోధక్ సమాజం ముఖ్య ఉద్దేశ్యం అని జ్యోతిబా సతీమణి సావిత్రిబాయి పూలే మహిళల సమాజానికి విద్య ద్వారా విజ్ఞానం వస్తుందని వారి కోసం పాఠశాలలో ఏర్పాటు చేసి నరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కులాంతర వివాహాలు మనువాదానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా సమాజ అభివృద్ధి కోసం



చేసినటువంటి వారు త్యాగాల బాటలో మనమంతా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ రమేష్, ఆర్ కృష్ణ, జి రమేష్, ఏ శ్రీను, పెద్ద మాత్య, కెన్యా, వెంకన్న, శ్రీను, రాములు, మల్లయ్య,చ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## .దుర్గాదేవి శర్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాలయంలో కరపత్రాల ఆవిష్కరణ



**కారేపల్లి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
దసరా పండుగను పురస్కరించుకొని కారేపల్లి శివాలయం భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని శనివారం రైల్వే స్టేషన్ రోడ్‌లోని శివాలయంలో శివాలయం భక్త మండలి సభ్యులు ఆవిష్కరించారు. అక్టోబర్ 3వ తేది నుంచి 12వ తేదీ వరకు దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. 3వ తేదీ బాలత్రిపుర సుందరిదేవి, 4న గాయత్రిదేవి, 5న లలితా త్రిపుర సుందరిదేవి, 6న శాఖంబరిదేవి, 7న అన్నపూర్ణదేవి, 8న మహాలక్ష్మీదేవి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసురిమర్దిని, 12న శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. 12న సాయంత్రం 6గంటలకు షమీ పూజ, 13న గ్రామోత్సవం, ఊరేగింపు అనంతరం నిమజ్జనంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు నాగసాయిశర్మ పేర్కొన్నారు. 9రోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శివాలయం భక్త మండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం భక్త మండలి సభ్యులు, గ్రామస్తులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రలో భాగంగానే మంత్రి ఇంటిపై రైడ్స్

**కారేపల్లి,సెప్టెంబర్ 28,, (ప్రభాతవార్త) :**
రాజకీయ కుట్రలో భాగంగానే మంత్రి ఇంటిపై రైడన్స జరిగాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు విమర్శించారు. కారేపల్లి మండల కేంద్రంలోని స్వగృహంలో శనివారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని, అదే విధంగా కాంగ్రెస్ నేతలను రాజకీయంగా అణగదొక్కాలనే లక్ష్యంతో మోడి తమ మోకాలి సంస్థలైన ఈడీతో దాడులు చేయిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బలమైన రాజకీయ నాయకుడు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి మీద శుక్రవారం ఉదయం నుండి ఈడీ అధికారులు దాడులు నిర్వహించి మంత్రిని భయపెట్టాలని మోడి, కేసీఆర్ ఇద్దరు కలిసి కుట్ర పన్నుతున్నారని తిరుపతిరావు ఆరోపించారు. ఇలాంటి దాడులు మంత్రికి కొత్తేమి కాదని, ఎన్నికల సమయంలో కూడా కావాలనే దాడులు నిర్వహించి ఇబ్బందులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసి కొండను తవ్వి ఎలుకను పెట్టారని గుర్తు చేశారు. మోడి, ఈడి, బోడీలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఇద్దరు రహస్య మిత్రులు కలిసి ఆడే ఆటను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని వారు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి పారీన్ శ్రేణుల నుంచి తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కారేపల్లి,సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
కారేపల్లి, చౌటుప్పల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పెద్దమండపల్లికి చెందిన ఎజ్జు తేజ (24) ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. ఆ ఉద్యోగ పని నిమిత్తం శుక్రవారం రాత్రి బస్సులో హైదరాబాద్ వెలుతున్నారు తాను ప్రయాణిస్తున్న బస్సు చౌటుప్పల్ వద్ద ఆగిపోగా, డ్రైవర్‌తో పాటు బస్ దిగి చూస్తుండగా, వెనుక నుండి వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు అవివాహితుడు కాగా అతని తండ్రి యేసురత్నం గ్రామంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్నాడు. తల్లి, ఒక సోదరి ఉన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే తేజ మృతితో పెద్దమడపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## మండల టీపీటీఎఫ్ అధ్యక్షులుగా మల్లం హరీష్

**కారేపల్లి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :**
సింగరేణి మండల టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మల్లం హరీష్ అన్నారావు దామోదర్ రావు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో





శనివారం ఎన్నికల పరిశీలకులు శ్యాంసుందర్, రాష్ట్ర సభ్యులు పద్మారాణి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ్యులందరు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

**వైరా, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):**
వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటిటివ్‌గా పనిచేస్తున్న చెరుకుమల్లి సీతయ్య(42) శనివారం ఉదయం 6గంటలకు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మధిర రోడ్డులో ఉన్న సీతయ్య స్వగృహం ప్రక్కన ఓ దుకాణానికి చెందిన ఐరన్ బోర్డుకు విదునయత్ సరఫరా అవతుండటంతో అది తెలియక బోర్డును తాకిన సీతయ్య విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో స్థానికులు హుటాహుటిన క్షతగాత్రుడ్ని హాస్పిటల్‌కి తీసుకెళ్లేసప్పటికీ ప్రయోజనం లేదు. కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామానికి చెందిన సీతయ్య గత కొన్ని ఏళ్ల క్రితం వైరాలో స్థిరపడ్డాడు. అతనికి భార్య కొడుకు ఉన్నారు. కుటుంబం పెద్ద హఠాన్మరణంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

# తిరుపతి లడ్డూ అపవిత్రతపై నిరసన ర్యాలీ



పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానంలోని మహా ప్రసాదంగా భావించే లడ్డూ అపవిత్రంపై పెనుబల్లి మండల హిందూ సమాజం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వియం. బంజర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి మండల కేంద్రంలోని వీధుల్లో గోవింద నామ స్మరణతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు ఆచంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించే తిరుపతి లడ్డూను సంపాదనే ధ్యేయంగా గత పాలకులు పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అవిపత్రం చేయడం దురదృష్టకరం అన్నారు. హిందూ సాంప్రదాయాలు, ధర్మాలపై జరుగుతున్న ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారు ఎవరిపై అయినా కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కల్తీకి కారకులైన వారిపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని పాలకులను కోరారు. అనంతరం పెనుబల్లిలోని రామాలయం వద్దకు నిరసన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి నాగేశ్వరరావు, అనుమోలు సాంబశివరావు, మిట్టపల్లి నరేంద్ర, వంగా చిన్న పండు, వర్తక సంఘం అధ్యక్షులు నాగుబండి ప్రభాకరరావు, వేముల నరసింహారావు, జెన్నారెడ్డి నరసింహారెడ్డి, మోరంపూడి మధు, సాంబారు వెంకటేశ్వరరావు, బొర్రా నరసింహారావు, సత్యనారాయణ, పామర్తి శ్రీనివాసరావు,ఆచంటి కిషోర్, నున్నా లక్ష్మి, భద్రకాళి, మల్లెల శ్రీనుతో మండల పరిధిలోని అనేక గ్రామాల నుండి హిందువులు పాల్గొన్నారు.

# నేడు లారీ అసోసియేషన్ ఎన్నికలు -హోరాహోరిగా ప్రచారం

**తీర్పు ఇవ్వనున్న 455 మంది సభ్యులు**

సత్తుపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ది లారీ అండ్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సత్తుపల్లి వారి ఎన్నికల ప్రచారం రావి నాగేశ్వరరావు ప్యానెల్, అండ్ దావూద్ పానెల్ల వర్గాల మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో గత ఐదు రోజుల నుండి హోరా హోరీగా ప్రచారం జరిగింది. ది లారీ అండ్ టిప్పర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఎన్నికల ప్రచారం నామినేషన్ల మరుసటి రోజు నుండి గత ఐదు రోజుల పాటు ఈ రెండు ప్యానెల్స్ మధ్య హోరా హోరీగా జరిగిన ప్రచారం జనరల్ ఎన్నికలను తలపించే విధంగా రంగంలో ఉన్న అభ్యర్థులు తమ ప్యానల్‌ను గెలిపించుకోవాలని శక్తి వంచన లేకుండా ప్రచారాలు నిర్వహించారు. రావి నాగేశ్వరరావు అధ్యక్షులుగా ఈ పానల్ కుర్చీ గుర్తుపై ప్రధాన కార్యదర్శి కొండపల్లి రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్‌కె. ఖలీల్, జాయింట్ సెక్రటరీగా పి. దాస్, కోశాధికారిగా ఎస్‌కె. మౌలాలీలు ఈ ప్యానెల్ సభ్యులు కుర్చీ గుర్తుపై పోటీ చేస్తుండగా, మరో ప్యానెల్‌కు దావూద్ అధ్యక్షుడిగా గడియారం గుర్తుపై పిఎల్ ప్రసాద్ సెక్రటరీగా, ఉపాధ్యక్షుడిగా పల్లె కోటేశ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎం. గోపాలకృష్ణ, కోశాధికారిగా ఎన్. విజయ్ కుమార్‌లు పైన తెలిపిన గుర్తుపై పోటీ చేస్తున్నారు. సత్తుపల్లి జూనియర్ బాలుర జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం 8. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు జరిగే పోలింగ్ జరుగుతుంది. ఎన్నికలు లాయర్ బాషా పర్యవేక్షణలో ఎన్నికల అధికారులుగా ఎం. హుస్సేన్, పి. రమేష్‌లు ఎ న్నికల అధికారులుగా వ్యహరిస్తున్నారు. ఈ రెండు ప్యానెల్స్ అభ్యర్థులను 455 మంది సభ్యులు పైన తెలిపిన రెండు ప్యానెల్స్ అభ్యర్థుల భవిష్యవ్యాన్ని ఈ 455 మంది సభ్యులు నేడు తీర్పు ఇవ్వనున్నారు. నేడు ఫలితాలు సాయంత్రం వెలువడనున్నాయి.

## హృదయ సంబంధ వ్యాధుల గురించి అవగాహన



తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా ప్రజలకు హృదయ సంబంధ వ్యాధుల గురించి అవగాహన డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయమం తప్పనిసరి అన్నారు. గుండె జబ్బులకు దూరంగా ఉండాలంటే మాంసాహారం, మద్యపానం, ధూమపానంకు తదితర వాటికి దూరంగా ఉంటూ ప్రశాంతైన జీవితాన్ని గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, స్టాఫ్ నర్స్ కళావతి, ఎంఎల్‌హెచ్‌పి రాజశ్రీ, అమృతరాజు, సంజీవ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వినోద సాహిత్య పుస్తకాలు చదివి మంచి విజ్ఞానాన్ని పొందండి



తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

పాఠ్యాంశాలతో పాటు విజ్ఞాన వినోద సాహిత్య పుస్తకాలు చదివి మంచి విజ్ఞానాన్ని పొందాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్నవల్లి ప్రధానోపాధ్యాయులు, ఉస్మానియా యూనివర్శిటి రిటైర్డ్ ప్రొఫెసర్ కట్టా సత్య ప్రసాద్ విద్యార్థులను కోరారు. శనివారం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అత్యంత విలువైన సాహిత్యానికి చెందిన వంద పుస్తకాలు పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రొఫెసర్ సత్యప్రసాద్‌కు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# 150 క్యూసెక్కుల పైగా సాగునీటిని వదలాలి



తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఖరీఫ్ వరి పంటలకు సిరిపురం మేజర్ కెనాల్ పరిధిలో 150 క్యూసెక్కులకు పైగా సాగునీటిని విడుదల చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం తల్లాడ వచ్చిన ఎమ్మెల్యేకు ఆయన రైతుల విషయంపై విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సాగునీరు రైతులందరికీ అందేలా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కారక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న తదితరులున్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్



పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులు ఎక్సైజ్ పోలీస్‌లకు పడ్డుబడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. సత్తుపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ సి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలం నుండి ఇద్దరు యువకులు విజయవాడ హైవే మార్గంలో ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్నారనే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని బయ్యన్నగూడెం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా గంజాయితో ఇద్దరు యువకులు పట్టుబడ్డారని తెలిపారు. వారి దగ్గర ఉన్న బ్యాగులో 5 కేజీల గంజాయి ఉందని, గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు, పల్సర్ వాహనం స్వాధీనపరచుకుని, ఆ ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## కుల నిర్మూలనకు పోరాడుదాం



సత్తుపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

జ్యోతిరావుపూలే, సావిత్రి పూలే స్థాపించిన సత్య శోధక సంస్థలు ఏర్పడి 151 సంవత్సరం అయిన సందర్భంగా కుల నిర్మూలణకై పోరాటం చేయాలని సిపిఐ ఎ ంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం సత్తుపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని పూనైలో 1873 సెప్టెంబర్ 24న స్థాపించిన సాంఘీక సంస్కరణ సమాజం కోసం అట్టడుగు వర్గాల వారికి, సూద్రులకు, దళితులకు, ముఖ్యంగా మహిళలకు విద్యా సాంఘీక హక్కులు, రాజకీయ చైతన్యం కలిగించడమే ఆయన యొక్క ఉద్దేశమని ఆయన అన్నారు. నేడు దేశంలో కుల, మత ద్వేషాలను బీజేపీ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, ముస్లీంలపై, క్రిష్టియన్‌లపై దాడులను నిరంతరం కొనసాగిస్తుందని, ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. అనంతరం సత్తుపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పార్సు వెంకటేష్, ఒగ్గు నాగిరెడ్డి, దుంపా రాఘవలు, కందిమళ్ల ప్రసాద్, పాండ్ల దుర్గ, హనుమంతరావు,బేతి దుర్గ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి యాకూబ్, మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్‌లు పాల్గొని మాట్లాడుతూ వైద్యశాలలో పనిచేసే కార్మికుల కుటుంబాలు చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ప్రతీ వైద్యశాలను సందర్శించి సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదలకాబడ్డాయన్నారు. అనంతరం స్థానిక వైద్యశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# ప్రకృతిని పరిరక్షించేందుకు భాగస్వామ్యులు కండి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుంతా రాజగోపాల్ పిలుపు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుంతా రాజగోపాల్ పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణంను పరిరక్షించాలని ఆయన చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో అయిదు కోట్ల సీడ్‌బాల్స్ తయారు చేసి అటవి ప్రాంతంలో చల్లించాలనే లక్ష్యంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ చేపట్టిన మహాయజ్ఞంలో భాగంగా శనివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్, జిల్లా సీడ్‌బాల్స్ ఇంచార్జ్ రేగూరి హనుమంతరావు, జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి



శ్రీనివాస్ ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులు, 150 మంది వాసవి కుటుంబ సభ్యులు పది లక్షల సీడ్‌బాల్స్ ను తయారు చేసే కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యామూర్తి గుంతా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన చెప్పారు. ప్రకృతి సమతుల్యతను కాపాడితేనే మానవ మనుగడ కొనసాగుతుందిని ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి ఒకటి లేదా రెండు మొక్కలు నాటేందుకు బాధ్యతగా చేపట్టాలని ఆయన చెప్పారు. సీడ్‌బాల్స్ తయారు చేసే కార్యక్రమంను చేపట్టిన వాసవి క్లబ్ వారిని ఆయన అభినందించారు. నేలకొండపలి ్లలో చేపట్టిన సీడ్‌బాల్స్ తయారు చేసే కార్యక్రమంలో 20 క్లబులు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో గౌతమి స్కూల్ కరస్పాండెంట్ కనవర్తి నాగేశ్వరరావు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమేష్, వాసవి క్లబ్ సెక్రటరీ రాధాకృష్ణ, కోశాధికారి వరప్రసాద్, డిస్ట్రిక్ ఆఫీసర్స్ రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, దోసపాటి కల్పన, గెల్లా కృష్ణారావు, కొత్తా రమేష్, కొత్తా కరుణ, కార్యదర్శులు, కోశాధికారులు వల్లభ పరిమళ, అత్తులూరి నాగలక్ష్మీ, గెల్లా మధు, మాటూరి శేషగిరిరావు, దోసపాటి అచ్యుతరామయ్య, యర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం మూటాపురం గ్రామం నందు సిపిఎం గ్రామ మహసభ జరిగింది ఈ సభలో బండి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. జెమిని ఎన్నికల పేరుతో ఒకే దేశం, ఒకే మతం, ఒకే నాయకుడని మోసపూరిత కపట నాటకాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ



సంస్థలను అమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజా ఉద్యమాల ద్వారా అమలయ్యే విధంగా చూస్తామని ఆయన చెప్పారు. రుణమాఫీని అమలు చేయడంలో ధారుణంగా విఫలమైనారని ఆయన విమర్శించారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేయాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మూటాపురం సిపిఎం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా ఏలూరి రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జోన్ బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, వీరు, ఏలూరి రంగారావు, ఇంటూరి అశోక్, చావ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులుగా శ్రీనివాసరావు, సురేష్ ఎన్నిక

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

2024-2026 సంవత్సరంకు గాను నేలకొండపల్లి మండల పిఆర్‌టియు శాఖ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా బోయిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తొర్తి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు పిఆర్‌టియు మండల కమిటీ నాయకులు శనివారం నేలకొండపల్లిలో ప్రకటించారు. ఈ నూతన కమిటీ గౌరవాధ్యక్షుడుగా బి.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా పోతగాని మాధవరావు, నాళం వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బొమ్మ శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా



ఎస్.కె.రెహనాబేగం, బి.మంగమ్మ, జి.ఉషశ్రీ, ఉపాధ్యక్షులుగా బి.వెంగళరావు, ఎం.రమేష్, మహిళా కార్యదర్శులుగా బి.లక్ష్మీసౌజన్య, ఎస్.కె.షకీరాబేగం, కార్యదర్శులుగా బి.కిషన్, ఏ.వెంకన్న, ప్రచురణల కార్యదర్శిగా డి.వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా టి.లక్ష్మీ, వి.పూర్ణచందర్‌రావు, ఎన్.జయరాజు, బి.నాగేశ్వరరావు, నరేందర్, పిఆర్‌టియు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అధ్యక్షులుగా సిఆర్‌పి. ఎం.ప్రసాద్ (నేలకొండపల్లి, ఎంఆర్‌సి), ఉపాధ్యక్షులుగా డి.పుష్పావతి, గౌరవ సలహాదారులుగా హరి శ్రీనివాసరావు, బి.చంద్రిక, రత్నకుమారి, కేవి కృష్ణారావు, నిర్మలకుమారి, వీరబాబు, అంబటి శ్రీనివాసరావు, ఎం.భాస్కరరావు, జి.లక్ష్మీనారాయణ, ఎన్.ఆనందరావు, పి.అప్పారావులు ఎన్నికైనారు.

# రాబిస్ పై విద్యార్థులకు అవగాహన

*కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.వరల్డ్ రాబిస్ దేను పురస్కరించుకొని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాబిస్ డే పై అవగాహన కొరకు పోటీలు నిర్వహించారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ వీరునాయక్, ముచ్చర్ల డాక్టర్ గోపికృష్ణ, విద్యార్థులకు రాబిస్ వ్యాధి ఎలా వసస్తుంది. వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెంపుడు జంతువులతో ఏలా ఉండాలనే విషయాలను వివరించి అవగాహన కల్పించి చైతన్య



పరిచారు.వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కాగా పశు వైద్యులు విద్యార్థులకు రాబిస్ పై అవగాహన కల్పించి చైతన్య పరిచినందుకు హెచ్ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని సందర్శించిన నరాటి ప్రసాద్

*ములకలపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ కార్మికుడి మృతదేహాన్ని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ శనివారం సందర్శించారు. కార్మికుడు పొడియం నారాయణ ఉరి వేసుకొని మరణించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి యూసుఫ్, బండి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## కేంద్ర బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగానే ఈడి దాడులు

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల ధ్వజం**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఇడి దాడులు జరపడం కేంద్ర బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగానే జరుగుతున్నాయని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రేస్ ప్రభుత్వంను అస్థిరపర్చడానికే కేంద్ర బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలను తప్పుదోవ పట్టించి భయభ్రాంతులను, అలజడులను సృష్టించేందుకు కుట్రతో కక్షపూరితంగా ఈడి దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజల హృదయాలలో శీనన్నగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అప్రతిష్టపాలు చేసేందుకు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. అప్రజాస్వామికంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం చేయిస్తున్న ఈడి దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాలకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు బొడ్డు బొందయ్య, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, ఆరెకట్ల గురవయ్య, రాయపూడి నవీన్, గూడవల్లి రామబ్రహ్మం, మోర మల్లయ్య, నల్లాని మల్లిఖార్జున్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, గుండా బ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు పాల్గొన్నారు

## ఏఎంసి చైర్మన్ వెన్నపూసలను సన్మానించిన పిఏసిఎస్ చైర్మన్‌లు



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములును శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు వివిధ పిఏసిఎస్‌ల చైర్మన్‌లు కల్సి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములుకు వారు శాలువా కప్పి సన్మానించి మెమెంటోను అందచేసారు. అంతేకాక, ఏఎంసి డైరక్టర్‌గా నియామకమైన రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తిని కూడా వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రామచంద్రాపురం పిఏసిఎస్ చైర్మన్ గూడవల్లి రామబ్రహ్మం, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్ అనంత కాశయ్య, రాజారామ్‌పేట పిఏసిఎస్ చైర్మన్ దరావత్ బాలాజీ, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చార్దు సంస్థ 30 వసంతాల వేడుక

*కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రాపురం గ్రామంలోని చార్దు సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు సంస్థ 30 వసంతాల వేడుకను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు సామల బాబు శనివారం తెలిపారు.సంస్థ స్థాపించి 30ఏళ్ళు కావడంతో ఆవిర్భావ వేడుకను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు, రైతులు, లబ్దిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.

# యువత ప్రయాణంలో నేటి మెగా జాబ్ మేళా తొలి అడుగు మాత్రమే

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**వైఫల్యం పొందటం పట్ల యువత భయం వదిలివేయాలి**

**స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** యువత ప్రయాణంలో నేటి మెగా జాబ్ మేళా తొలి అడుగు మాత్రమేనని, ఈ రోజు వచ్చే ఉద్యోగం చేస్తూ జీవితంలో మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగాజాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 18 కంపెనీలకు పైగా పాల్గొంటూ నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. సుమారు 1500 వరకు నిరుద్యోగులు మెగాజాబ్ మేళాలో పాల్గొనేందుకు వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ ఆఫర్ లెటర్‌లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ చదువు పూర్తి చేసుకొని ఉద్యోగాల వేటలో ఉన్న యువకుల ప్రయాణంలో నేడు జరిగే జాబ్‌మేళా మొదటి అడుగు మాత్రమే కావాలని అన్నారు. మనల్ని మనం ఎప్పుడూ తక్కువగా అంచనా వేసుకోవద్దని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్క యువతి యువకుడు ఆకాశమంత సాధించే అవకాశం ఉంటుందని మనం దృష్టి ఎంత పెడితే అంత సాధిస్తామన్నారు. జీవితంలో మనం ముందు చిన్న ఉద్యోగంతో ప్రారంభించిన తర్వాత ఎదిగేందుకు గల అవకాశాలను సృష్టించుకుని జీవితంలో ఎదగాలని కలెక్టర్ సూచించారు. యువత పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, దాని సాధన దిశగా కృషి చేయాలన్నారు. మన లక్ష్య సాధనలో అనేకసార్లు మనం వైఫల్యం చెందవచ్చని, వాటికి నిరుత్సాహ పడకుండా మళ్లీ ప్రయత్నించాలన్నారు. వైఫల్యం పొందటం పట్ల యువత భయం వదిలి వేయాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా దేశ అధ్యక్షుడిగా ఎన్నికై



మంచి సేవలు అందించి చరిత్రలో శాశ్వతంగా స్థానం పొందిన అబ్రహం లింకన్ అనేకసార్లు వైఫల్యం పొందారని అటువంటి మహానీయులను స్పూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ యువతకు సూచించారు. పోటీ పరీక్షల్లో పాల్గొనే పిల్లలకు గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఉపాధి అధికారి రవీందర్, జిల్లా ఉపాధి అధికారిణి ఎన్.మాధవి, ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్‌లు శ్రీనివాస్, రామ కృష్ణలు జూనియర్ ఉపాధి అధికారి నిర్మల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**డిగ్రీ కళాశాలలో అవసరమైన వసతుల కల్పనకు కృషి**

**పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితా అందించాలి**

**విద్యార్థినులు ఆంగ్ల బాషపై పరిజ్ఞానం పెంచుకోవాలి**

**ప్రపంచ డేబిస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణకు విద్యార్థులంతా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు. లూయీా పాశ్చర్ రేబిస్ వ్యాది నివారణకు టీకా కనుగొన్నారని ఆయన మరణించిన రోజును పురస్కరించుకొని ప్రపంచ రేబిస్ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, దానికి సంబంధించిన అంశాలను జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి వేణు మనోహర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో మానవుల స్పెసీస్ వచ్చి 4లక్షల సంవత్సరాలు మాత్రమే అవుతుందని భూమి గ్రహం దాదాపు 400 కోట్ల సంవత్సరాలకు పైగా ఉందని మానవులు వచ్చి చాలా తక్కువ సమయం అయినప్పటికి మన కారణంగా అనేక రకాల జాతులు అంతరించిపోతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమిపై మనం ఉన్నంతకాలం, ఇతర జాతుల ఉనికిని ఇబ్బంది కలిగించకుండా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. వీధికుక్కల దాడుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రేబీస్ వ్యాది సోకకుండా కుక్కలకు టీకా అందిస్తున్నామన్నారు. కుక్కలు పెంచుకోవాలనుకునే వారు అడాప్ట్ చేసుకోవాలని, చూసుకునే ఆసక్తి సంపూర్ణంగా ఉంటేనే పెంచుకోవాలని, అనవసరంగా సరదా కోసం కుక్కలను తెచ్చుకొని కొన్నిరోజుల తర్వాత వదిలేయడం చేయవద్దన్నారు. విద్యార్థినులంతా పర్యావరణ సంరక్షణకు ముందుకు రావాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, రోజు కొంత నడక అలవాటు చేసుకోవాలన్నారు. వరదల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రంగా డిగ్రీ కళాశాల అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. డిగ్రీ కళాశాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అవసరమైన మౌళిక వసతులు, సౌకర్యాలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు మొదలగు వివరాలు కళాశాలలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితా అందించాలని వెంటనే సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ లాంగ్వేజ్ కోర్సులు శిక్షణ అందించేందుకు అదనపు కంప్యూటర్, ప్రొజెక్టర్, ఆడిటోరియంలో చైర్, ఆడియో సిస్టమ్ మొదలగు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలని, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగాలు చేయాలనుకునే వారికి ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరం ఉందని అన్నారు. ఒకే రోజు మనకు ఏ బాష రాదని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడటం ప్రారంభించాలన్నారు. విద్యార్థులకు స్పొకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ అందిస్తామన్నారు. మనకు భాష తెలిసినా కూడా మాట్లాడకపోతే నమ్మకంరాదని, చిన్న చిన్న సంభాషణలు ఆంగ్లంలో చేయడం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.

తెలుగు సాహిత్యవేత్త గుర్రం జాషువా జయంతి సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వేణు మనోహర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వసతిగృహాల విద్యార్థులకు డివిజన్ స్థాయి క్రీడల ఎంపికలు

**- ఐటీడీఏ పీవో రాహుల్**



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగంలో డివిజన్ స్థాయి క్రీడల ఎంపికలను నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జూనియర్స్‌లో బాల బాలికలు 14 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, ఎనిమిదో తరగతి చదువుతూ ఉండాలని, సీనియర్స్ బాల బాలికలు 17 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని అన్నారు. ఈ నెల 29న బాలికలకు, 30న బాలురకు డివిజన్ స్థాయిలో ఎంపికలు నర్విహించడం జరుగుతుందని, ప్రతిభ కనపర్చిన వారిని ప్రతీ పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు మాత్రమే రావాలని, డివిజన్ లెవల్ ఎంపికలకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని, ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు. ఇల్లెందు డివిజన్‌కు బుగ్గ వెంకటేశ్వర్లు, రాంబాబు, దుమ్ముగూడెం డివిజన్‌కు నాగేశ్వరరావు, వసంత్, పాల్వంచ డివిజన్‌కు సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, మణుగూరు డివిజన్‌కు కల్తీ వెంకటేశ్వర్లు, దమ్మపేట డివిజన్‌కు సున్నం రామారావు, నగేష్ ఇంచార్జులుగా వ్యవహరిస్తారని చెప్పారు.

## పత్తి కొనుగోలుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**5సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు**

**పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన**

**పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికబద్దంగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయఖ్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వానాకాలం 2024-25 సీజన్ పత్తికొనుగోలు యాక్షన్ ప్లాన్‌ను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 1,99,700 ఎకరాలతో పంట వేయడం జరిగిందని, 1,79,730 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనాతో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఖమ్మంజిల్లాలో 5సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పొడవు పింజ రకం పత్తి పంట క్వింటాల్‌కి 7521 రూపాయలు, మధ్య పింజర రకానికి 7121 రూపాయల మద్దతు ధర ప్రకటించామని, అక్టోబర్ రెండవ వారం నుంచి పత్తి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, పత్తి పంట కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్, అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, పత్తి పంట తేమశాతంపై కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన ధర కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, లీగల్ మెట్రాలజీ అధికారి ఎస్.విజయబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.అజయ్‌కుమార్, విద్యుత్‌శాఖ అధికారి సతీష్, సిసిఐ అధికారులు సతీష్, అవినాష్, యుడి తయాడే, జిన్నింగ్ మిల్లులు ప్రొపెటర్లు, కాటన్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి పి.ప్రవీణ్‌కుమార్, మోహిసిన్ సుల్తానా పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకుంటున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పాల్ జ్యోతి కల్పించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.72వేలు పాఠశాలకు మంజూరు కావడంతో విద్యుత్ సదుపాయం, ఫ్యాన్‌లు, తలుపులు, కిటికీలు, త్రాగునీరు, మూత్రశాలల సదుపాయం పనులు నిర్వహించి పాఠశాలను అభివృద్ధి చేశారు. మెరుగైన సదుపాయాలు కల్పించడంతో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో





ఆనందంగా విద్యాబుద్దులు నేర్చుకుంటున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయడంతో పాటు పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు హెచ్ ఎం బి.పాల్ జ్యోతి తెలిపారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్దిస్తుందన్నారు.

## మండల పీఆర్టీయు అధ్యక్షులుగా పి.రాములు



కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): కామేపల్లి మండల పీఆర్టీయు సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కామేపల్లి మండల నూతన పీఆర్టీయు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... నూతన కమిటీ సమర్ధవంతంగా పనిచేయాలని వారికి అభినందనలు తెలిపారు. మండల గౌరవాధ్యక్షుడిగా జె.జైబ, మండల అధ్యక్షుడుగా పి.రాములు, ప్రధాన కార్యదర్శిగా టి.వెంకన్న, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.మురళీధర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా డి.మాలిక, ఉపాధ్యక్షుడుగా డి.శశికళాధర్, కార్యదర్శులుగా ఎన్.రవి, మునియా, టీ.పవన్, విజయలక్ష్మి తదితరులు ఎన్నికైయ్యారు. సంఘ అభివృద్ధికి సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతన మండల అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి వెంకన్న స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

# శ్రీనన్న పై ఈడి దాడులను ఖండించండి..

### . డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): తెలంగాణతో పాటు బీజేపీ కాకుండా ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రభుత్వాలను పడగొట్టాలని, ప్రజాస్వామ్యంను అపహాస్యం చేసి బీజేపీ పార్టీ, కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానిలో భాగంగా శుక్రవారం పొంగులేటి పై ఈడి దాడులు చేయడం జరిగిందని ఈ విషయంపై ప్రజాస్వామిక వాదులు, ప్రతిపక్షాలు ఖండించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శనివారం జరిగిన సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... ఇచ్చిన మాటకు



కట్టుబడి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సహించలేని కేంద్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయాలని, దీని ద్వారా బీజేపీ పార్టీ లబ్దిపొంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచితంగా ఈడి దాడులను నిర్వహించడం చాలా దురదృష్టకరమని, బీఆర్ఎస్ బీజేపీ పార్టీ లోపాయకారి ఒప్పందం చేసుకుందని, చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం పై జరిగిన అవినీతిని, ఫోన్ ట్యాపింగ్ కేసులను, అక్రమ సంపాదన కేసులపై దాడులు చేయలేక, కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న ఈడి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బానోత్ నర్సింహానాయక్, మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య, మేకల మహేష్‌బాబు, మేకల లక్ష్మీనారాయణ, రాయల నాగశంకర్, దాసరి వెంకన్న, గుగులోత్ కిషన్, గుండ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డి స్మారక భవనం నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): కామేపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనాన్ని (మండల కాంగ్రెస్ కార్యాలయంను) రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, పార్టీ నాయకులు మాలోత్ ప్రేమ్ కుమార్, వరికొల్లు సైదులు, భూక్యా సీతారాములు, నల్లమోతు వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుగుణమ్మ నివాళులర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె రాంబాబు తల్లి గాదె సుగుణమ్మ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుగుణమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షుడు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అరెం రవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేండ్ల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీను, కిసాన్ సెల్ అధ్యక్షుడు వరికొల్లు సైదులు, కోల వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, సిరిపురపు కోటయ్య, గాడిపల్లి నర్సయ్య, వీరస్వామి, మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, ముక్తి సాంబశివరావు, లావుడ్యా వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రదర్శన



కామేపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త): కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ఓటర్ల జాబితాను వార్డుల వారీగా శనివారం ప్రదర్శించారు. పంచాయితీ కార్యదర్శి నర్సింహా, సిబ్బంది ఓటర్ల జాబితాను గ్రామ పంచాయితీ కార్యాలయం నోటీసు బోర్డుతో పాటు 12వార్డులలో ప్రధాన సెంటర్లలో ప్రదర్శించారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించి ఓటర్లకు సమాచార నిమిత్తం ప్రదర్శించడం జరిగిందని కార్యదర్శి నర్సింహా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్ నాయక్, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, అజ్మీర భక్తీయా, అజ్మీర నవీన్, గ్రామస్తులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

వైరా, సెప్టెంబర్28, (ప్రభాతవార్త): టిఎస్‌ఆర్ఎస్ బాలికల పాఠశాల వైరా నం జరిగిన మండలస్థాయి క్రీడల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొదటి, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకొని జోనల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మండలస్థాయిలో ఖోఖో సీనియర్ బాలుర మొదటి స్థానం, జూనియర్ బాలుర ద్వితీయ స్థానం సాధించారు. జోనల్ స్థాయిలో కూడా ఖోఖో జూనియర్స్ బాలుర మొదటి స్థానం, సీనియర్ బాలుర ద్వితీయ స్థానం సాధించి జిల్లా జట్టుకు ఎంపికైన మా విద్యార్థులు ఖోఖో అండర్ 14 బాలుర విభాగం సేతు వెంకటహర్షిత్, భూక్యా లోకేష్, వేమిరెడ్డి సృజన. ఖోఖో అండర్ 17 బాలుర విభాగం



నంద్యాల ఉదయ్‌రామ్‌చరణ్, భూక్యా రేవంత్, తెల్లబోయిన యశ్వంత్. ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూ మేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడు తూ క్రీడలు శారీరక ఎదుగుదలకు, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేసాతయని, పిఈటిల సమక్షంలో విశాలమైన ఆటస్థలం నందు ఎంతగానో శ్రమపడి క్రీడల్లో మంచి తర్ఫీదు తీసుకొని మండల జోనల్ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికకావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ పాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, పిఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశానికి తుమ్మల వర్గీయుల డుమ్మా!





*దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో శనివారం జరిగిన మండల స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గీయులు దూరంగా ఉన్నాయి. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని తుమ్మల, పొంగులేటి వర్గాలకు చెందిన నాయకులు ఖచ్చితంగా హాజరు కావాలని హుకుం జారీ చేసిప్పటికి తుమ్మల వర్గీయులు మాత్రం ఈ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ నేపధ్యంలో తుమ్మల వర్గీయులు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతుల్లోనూ, ఇతర వర్గాల్లోనూ అత్యంత ఆదరణ కలిగిన వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాభవాన్ని తగ్గించే విధంగా, ఆయన ప్రతిష్ఠను మసగ బారే విధంగా కొంతమంది నాయకులు కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో వారి వ్యవహారం మాకు నచ్చక మేము ఈ సమావేశానికి హాజరు కాలేదని బహిరంగంగా చెబుతున్నారు. దమ్మపేట మార్కెట్ యార్డు పదవిని తుమ్మల వర్గీయుడైన కొయ్యల అచ్యుతరావుకి ఇవ్వాలని గతంలోనే తాము ఎమ్మెల్యే జారెకు తెలిపినప్పటికి తాము సూచించిన వ్యక్తికి కాకుండా అదే కులానికి చెందిన మరో వ్యక్తిని తెరపైకి తీసుకువచ్చి ఈ వ్యక్తి పాతతరం కాంగ్రెస నాయకుడని తెరవెనుక రాజకీయాలు చేయడం తమకు నచ్చలేదని తుమ్మల వర్గీయులు చెబుతున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వైఖరి ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్‌లో కూడా ఇదే పునరావృతం అవుతుందని అన్నారు. ఇదిలా ఉండగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇందుకు గాను పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు వేయడం జరుగుతుందని, మండలానికి చెందిన నాయకపోడు కులానికి చెందిన వ్యక్తినే మార్కెట్‌యార్డ్ కమిటి ఛైర్మన్‌గా నియమిస్తానని జారె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు అయోమయంలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ కలపాలని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాజుపేట బీ శాఖ 8వ మహాసభ డీ.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ .. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని, ఆంధ్ర విభజనలో భాగంగా ఆంధ్రలో కలిసిన భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఒక భాగం ఆంధ్రలో, ఒక భాగం తెలంగాణలో ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరెంటు మీటర్లు, మిషన్ భగీరథ నీళ్ళు కూడా వారికి అందుబాటులోకి రాలేదని ఆయన విమర్శించారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకురాలు నాదెళ్ళ లీలావతి ఆవిష్కరించగా అమరవీరుల చిత్రపటాలకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, సీనియర్ నాయకులు ఎం.వీ.ఎస్.నారాయణలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రారంభ సభలో పార్టీ పట్టణ కార్యదర్శి బాబు ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు వై.వెంకట రామారావు, పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, ఎన్.నాగరాజు, యు.జ్యోతి, జీవనజ్యోతి, భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల యొక్క ఆరోగ్యం, పోషణ, సంరక్షణపై అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం అంజిపాక గ్రామంలో చిన్నపిల్లల యొక్క విద్య,ఆరోగ్యం, పోషణ, సంరక్షణపై శనివారం ఒక అవగాహన సమావేశం జరిగింది. సీఆర్‌వై ప్రభుత్వ అనుబంధ సంస్థ దుమ్ముగూడెం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలువురు మాట్లాడుతూ ... చిన్న పిల్లల యొక్క పోషకాహారం ఆరోగ్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, అలాగే గర్భిణీ బాలింతలు కూడా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. చిన్నపిల్లల యొక్క ఆరోగ్యం, పోషక సంరక్షణపై ప్రభుత్వం యొక్క పాత్ర ఏ విధంగా ఉంటుంది అన్న అంశంపై సీఆర్‌వై ఎఫోర్ట్ ఆర్గనైజేషన్ కో.ఆర్డినేటర్ పీ.సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, దుమ్ముగూడెం ఆరై నర్సింహారావులు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంజిపాక మాజీ సర్పంచ్ నాగేంద్రబాబు, సీవోలు కే.గోపి, కే.వెంకట్, సీ.హెచ్.నర్సింహారావు, కే.రాజశ్రీ, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం సావిత్రి, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, ఈడీలకు భయపడేది లేదు...

*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

రాజకీయ కుట్రలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటిపై ఈడి దాడులు జరిగాయని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు రహస్య మిత్రులైన మోడీ, కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు.రాజకీయంగా పొంగులేటిని అణగదొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు.మోడీ, ఈడీలకు బయటపడేది లేదని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంపై బీజేపీ కుట్ర చేస్తుంద న్నారు.రేవంతన్న సర్కారుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి తట్టు కోలేక బీజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు.ప్రజా సర్కార్ ఆత్మస్థై ర్యాన్ని దెబ్బతిసే యత్నాలు జరుగుతున్నాయన్నారు.మంత్రి పొంగులేటిపై ఈడి దాడులు చేయించింది బీజేపీ యే అన్నారు.ఎవ్వరు ఏం చేసినా... ప్రజా ప్రభుత్వాన్ని ఆపలేరు... శ్రీనాన్నని ఎవ్వరూ ఏమి చేయ్యలేరని గింజల నర్సింహారెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్‌హెచ్ 930పీ పై తహసీల్దార్‌కు వినతులు

## రోడ్డు మ్యాప్ మార్పు చేయండి: హైవే బాధితులు



*టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:*

వలికొండ నుంచి కొత్తగూడెం వరకు నిర్మించనున్న నేషనల్ హైవే 930పీ రోడ్డు లో టేకులపల్లి మండల పరిధిలోని పలువురు అభ్యంతరాలు తెలుపుతూ టేకులపల్లి తహసిల్దార్‌కు వినతి పత్రాలను శనివారం తెలిపారు.మండల కేంద్రంలోని బోడు రోడ్డులో వై జంక్షన్, హైవే ద్వారా 300 మీటర్ల వరకు రోడ్డు మార్క్ పెట్టడంతో చాలా ఇండ్లు ,భూములు బాధితులకు భారీగా నష్టం జరుగుందని వాపోయారు. మాకు న్యాయం చేయాలని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు.సులానగర్, రాజుతండా చెందిన బాధిత రైతులు టోల్గేట్ కోసం రైతల భూములను మార్కింగ్ పెట్టడాన్ని అభ్యంతరం తెలిపారు. హైవేకు మేము వ్యతీరేకం కాదని, టోల్గేట్ మార్పుపై పున: పరిశీలించాలని తమకు జీవనాధారమైన సాగు భూములను కోల్పోవాల్సి వస్తుందని సర్వే ప్రక్రియ కూడా సక్రమంగా నిర్వహించాలేదని బాధితులు వాపోయారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి కిష్టార్జునరావు, అన్నారపు వెంకటేశ్వర్లు,అంబాల యాదగిరి, గుడిపూడి వీరయ్య,మోహన్‌రావు, రాజేశ్వరరావు. వజ్రాల తిరుపతమ్మ, కంద సావిత్రి,రాసమల్ల నరసయ్య, బోడ్డు ముత్తయ్య, బోడ్డు రాము, బానోత్ శివలాల్, ధారవత్ బాల, కంచర్ల కన్నయ్య పాల్గొన్నారు.

## ముగిసిన కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో కొబ్బరిఅభివృద్ధి బోర్డు డిప్యూటి డైరెక్టర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ



శిక్షణ విజయవంతంగా ముగియడం, శిక్షణ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులు ప్రదర్శించిన నాటకాన్ని చూసి సంతోషించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించుకొని తమ జీవనోపాధి పెంచుకోవాలని అన్నారు. బోర్డు ద్వారా అందించే పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ హేమంత్ కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాలకృష్ణమూర్తి, రమేష్, కృష్ణతేజ, పావని, మధుసూధన్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా ప్రచురణ



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

2024 సాదారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట మండలంలో సిద్ధం చేసిన ఓటరు తుది జాబితాను శనివారం ప్రచురించారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ ఓటరు జాబితాను నోటీస్ బోర్డులో పొందుపరిచారు. అదే విధంగా పంచాయతీ కార్యాలయాల వద్ద తుది జాబితా సిద్ధంగా ఉందని తెలిపారు.

## 30న కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభ సమావేశం

*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో ఈ నెల 30న ఉదయం 11గంటలకు సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య శనివారం తెలిపారు.ఈ సభలో ఆడిట్ రిపోర్ట్ ఆమోదం, మరణించిన వారి సభ్యుల వారసులకు వారసత్వ హక్కు కల్పించుట, అంచనా బడ్జెట్‌ను ఆమోదించడం జరుగుతుందన్నారు.సకాలంలో పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొని మహాజన సభను విజయంతం చేయాలని ఆయన కోరారు.

## దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో ఉన్న దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీన దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం9 గంటల నుంచి దివ్యాంగుల బస్‌పాస్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు శారీరక వైకల్యం, మానసిక వైకల్యం, కుష్టిలోపం, చెవిటి, మూగ, ఉన్నవారు సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు రెండులతో క్యాంపుకు హాజరు కావాలని ఒక పాస్ ధర రూ.50లుగా నిర్ణయించినట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి తెలిపారు.